సంపుటం 18 సంచిక 198 రిజిస్టరు నం. 45 స్థాపితం 1925

గోలకొండపత్రిక

హైద్రాబాదు 18 - 8 - 1960 గురువారం సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి ఎం. ఎ. 4 పేజీలు: 7 నయాపైసలు

స్మారక చిహ్నాల మరమ్మతులకు కేంద్ర బడ్జెటులో రు. 2 లక్షలు

న్యూఢిల్లీ, ఆగస్టు 17: 100 సంవత్సరాలకు మించనికాలంనాటి చారిత్రక, సాంస్కృతిక శాస్త్ర ప్రాముఖ్యం గల స్మారక చిహ్నాల సంరక్షణ వ్యవహారాలు చూసే సంస్థలకు ఆర్థికసహాయంచేసే నిమిత్తం కేంద్ర శాస్త్ర పరిశోధనల సాంస్కృతిక వ్యవహారాల మంత్రిత్వశాఖ జరుగుతున్న సంవత్సరంలో రూ. 2 లక్షలు కేటాయించింది. రిజిస్టరు కాబడిన సంస్థలకు మాత్రమే యీనధకంక్రింద ధనసహాయం ఇవ్వబడుతుంది. అతిముఖ్యమైన మరమ్మతులు సాగించవలసిన సంరక్షణ చర్యలు తీసుకోవలసిన ప్రత్యేక సందర్భాలకు ప్రాధాన్యం చూపబడుతుంది.

రాష్ట్రపతి హామీ శాసన రూపం తాల్చాలని రాజాజీ సూచన

మదాసు, ఆగస్టు 17

హిందీభాష హిందీయేతరులపై ఏమాత్రం బలవంతాన అమలు పరచబడదని స్వాతంత్ర్య దినోత్సవసభలో రాష్ట్రపతి డా॥ రాజేంద్ర ప్రసాద్ కావించిన ప్రకటనను పేర్కొని స్వతంత్రపార్టీ నాయకుడు శ్రీమాన్ రాజాజీ యీ హామీకి స్పష్టమైన శాసన రూపం ఇస్తే బాగుంటుందని సూచించారు. రాష్ట్రపతి కావించినటువంటి అనధికార ప్రకటనలతో తృప్తి పడజాలమని ఆయన అన్నారు.

చైనా దురాక్రమణ తత్వంపట్ల కమ్యూనిస్టుల మూగనోము

రష్యాకుప్రతిదేశంలోనూపార్టీయే గూఢచారి సంస్థఅని శ్రీకుంజ్రూ

కమ్యూనిస్టుల దేశద్రోహ వైఖరిపై రాజ్యసభలో పలువురి తీవ్ర విమర్శ

అంతర్జాతీయ వాతావరణం పట్ల శ్రీ నెహ్రూ ఆందోళన

న్యూఢిల్లీ, ఆగస్టు 17

భారత కమ్యూనిస్టులు పూర్తిగా సత్యానికీ దేశభక్తికీ దూరులై వ్యవహరిస్తున్నారనడానికి చైనా-ఇండియా సరిహద్దు వివాదం పట్ల వారి వైఖరియే నిదర్శనమని నేడు రాజ్యసభలో ప్రధాని శ్రీ నెహ్రూ వివరించారు. విదేశాంగ వ్యవహారాలపై చర్చలో పాల్గొన్న కమ్యూనిస్టు నాయకుడు శ్రీ భూపేశ్ గుప్త తన 40 నిమిషాల ప్రసంగంలో ఎన్నో విషయాలు ఎన్నో రాజ్యాల దురాక్రమణ తత్వాల్ని గురించి ప్రస్తావించి కూడా సభ్యులెంత హేళన చేసినా ప్రధాని నెహ్రూ రిమార్కునుకూడా ప్రస్తావించక చైనా దురాక్రమణ వ్యవహారాన్ని గూర్చి ఒక్కముక్క అయినా మాట్లాడలేదు.

ఎవరైనానరే తాను భారతీయుడినని చెప్పుకుంటూ చైనా వివాదం వంటి విషయంలో భారత కమ్యూనిస్టులవలె ప్రవర్తిస్తే మాత్రము చాలా బాధపడుతాను అని శ్రీ నెహ్రూ విదేశాంగ వ్యవహారాలపై చర్చను ప్రారంభిస్తూ పేర్కొన్నారు.

శ్రీ భూపేశ్ గుప్త అనంతరం శ్రీ హృదయనాథ కుంజ్రూ ప్రసంగిస్తూ శ్రీ గుప్త వైఖరిని విమర్శించారు. ఆయన ప్రపంచములో అన్ని దేశాల దురాక్రమణల్ని గురించి మాట్లాడి పొరుగు దేశము చైనా దురాక్రమణను గుర్తించకుండా విడిచి పుచ్చడం విచిత్రమేనని శ్రీ కుంజ్రూ అన్నారు

ప్రధాని శ్రీ నెహ్రూ తన ప్రసంగములో శిఖరాగ్ర చర్చల వైఫల్యానంతర పరిస్థితిని పేర్కొని అగ్రరాజ్యాల్ని చాలా భిన్నించుకునిఉన్నాయనీ ఏసంఘటనవల్లనైనా పెద్ద కల్లోలము యుద్ధము ఏర్పడే తీవ్ర వాతావరణం ఏర్పడిందనీ ప్రస్తుత ప్రపంచం ప్రమాద స్థాయిలో ఉందనీ అన్నారు.

నిరాయుధీకరణ తప్పనిసరి అనీ క్రమక్రమంగా దాన్ని సాధించాలనీ అందుకు అగ్రరాజ్యాలు నాల్గింటి మధ్య ఒప్పందమే మార్గమనీ కూడా నెహ్రూ నేడు తెలిపారు.

కాంగోసమస్యను ప్రస్తావించి శ్రీ నెహ్రూ సమితి ఉన్నత కార్యదర్శి కృషిని అభినందించారు. బెల్జియం తన చర్యల ద్వారా కాంగోకు తాను స్వాతంత్ర్య ప్రదానం చేసిన సౌదార్యాన్ని క్రిందుపరుస్తున్నదని సమైక్య కాంగో నేతప్ప అందులో ఒక స్వతంత్ర భాగాన్ని పరిగణించాల్సిన హేతువు ఇండియాకు కనపడలేదనీ ఆయన అన్నారు.

దక్షిణాఫ్రికా వర్ణవిచక్షణవిధానం కామన్వెల్తు సంబంధాలను గురించి పేర్కొంటూ శ్రీ నెహ్రూ కొద్ది నెలల్లో కామన్వెల్తు యీ వర్ణవిచక్షణ వ్యవహారంపై ఏదో ఒకనిర్ణయం గైకొనవలసిరాగలదన్నారు.

కాల్వనీటి తగాదా మరో రెండు మూడు వారాల్లో పరిష్కారమై తాను సంతకాలకు పాకిస్థాన్ పోగలనని కూడా నెహ్రూ తెలిపారు.

భూపేశ్ గుప్త—కుంజ్రూ

పిమ్మట కమ్యూనిస్టు నాయకుడు శ్రీ భూపేశ్ గుప్త మాట్లాడుతూ శిఖరాగ్ర చర్చల వైఫల్యానికి గూఢచారి విమానాలే కారణాలని ముఖ్యంగా అమెరికా దురాక్రమణవల్ల కాంగోకి అరోపించారు. గోవా విముక్తిని గురించి, ఫ్రెంచి భూభాగాల డిజురే మార్పిండినిగురించి ప్రభుత్వ చర్యల్ని ఆయన ప్రశ్నించారు. ఇండియా తూర్పుజర్మనీని ఎందుకు గుర్తించరాదని అడిగారు. శ్రీ కుంజ్రూ ప్రసంగిస్తూ శ్రీ గుప్త రాజ్యసభలోని రష్యాప్రతినిధివలె మాట్లాడుతున్నారన్నారు శిఖరాగ్రచర్చల వైఫల్యానికి రష్యాబాధ్యతకూడాఉందన్నారు. వివిధ దేశాల్లో రష్యాకు గూఢచారులు గానిచేసుగల కమ్యూని పార్టీలు ఉంటుండగా అది వేరే గూఢచారి చర్యలకు పూనుకోవలసిన అవసరమేముంటుందని శ్రీ కుంజ్రూ ప్రశ్నించారు

చర్చ వివరాలు

భారత విదేశాంగ విధానాన్ని పూర్తిగా బలపరుస్తూ సవరణ ప్రతిపాదించిన శ్రీసత్యచరణ్ (యు.పి కాం) ప్రాన్య ఖండంలో శాంతిని భగ్నపరచింది చైనాయేఅని వాదించారు. శ్రీ డి. పి. సింగ్ (పి ఎస్ పి, బిహార్) ఇండియా బలాన్ని చవిచూసేవరకూ చైనా సక్రమంగా ప్రవర్తించేట్లులేదని ఆఫ్‌గనిస్థాన్ పాకిస్తాన్ విమానాల్ని దింపించివేసినప్పుడు చైనా విమానాల్ని సరిహద్దు దాటివస్తే ఇండియా ఎందుకు దింపించివేయరాదని ప్రశ్నించారు శ్రీ పి.యన్. సప్రూ (కాం-యు పి) చైనా వివాదం ఇండియా మరో దేశంతో సైనికఒప్పందం కుదుర్చుకున్నంతమాత్రాన పరిష్కారం కాదన్నారు, శ్రీయుతులు జస్వంత్ సింగ్ (డెమో-రాజస్థాన్) అక్బరుద్దీ ఖాన్ (కాం-ఆంధ్ర) ఇ. రహీం ముస్లిలీగ్-కేరళ) కూడా చర్చలో పాల్గొన్నారు.

రేపు ప్రధాని నెహ్రూ చర్చకు జవాబిస్తారు.

సమ్మెకాలంలో రైల్వేలు తంతితపాలా శాఖలు

రాజ్యసభలో వివరాల ప్రకటన

న్యూఢిల్లీ, ఆగస్టు 17

దేశంమొత్తంమీద దామాషాన 176 లక్షల రైల్వేల ఉద్యోగులు సమ్మెకాలంలో పనులకు రాలేదనీ దీనివల్ల 854700 పనిగంటలు నష్టమయ్యాయనీ సమ్మెసమయంలో 67 లక్షల అదనపు ఖర్చు అంచనా వేయబడిందనీ రాజ్యసభలో వ్రాత పూర్వకంగా జవాబిస్తూ రైల్వేమంత్రి శ్రీ జగజీవనరాం చెప్పారు. సమ్మెవల్ల మొత్తందేశంలో 1402 ప్యాసింజరు రైళ్లు, 186 మెయిల్ - ఎక్స్‌ప్రెస్‌లు, 8152 గుడ్సుబండ్లు రద్దుచేయాల్సి వచ్చిందన్నారు.

సమ్మె సందర్భంగా తంతితపాలా టెలిఫోన్ శాఖలలోని 782 మంది ఉద్యోగులు కోర్టుద్వారా కొలింప బడినందున బర్తరఫ్ చేయబడ్డారని రాజ్యసభలో మరోప్రశ్నకు ట్రాన్సుపోర్టు మంత్రి శ్రీ సుబ్బరాయన్ అన్నారు 88మంది డిపార్టు మెంటల్ విచారణ పిమ్మట తొలగింప బడ్డారనీ, మరో 1197 మందిపైకూడా చర్య తీసుకోబడిందనీ మంత్రి వివరించారు ఇలా అన్నిరకాలుగా చర్యలకు గురయిన ఉద్యోగులు 2017.

వచ్చేఎన్నికలకు గాను జనాభా లెక్కల సేకరణకయి దేశం మొత్తం మీద 7వన్నరకోట్లు ఖర్చు అంచనా వేయబడిందని డిప్యూటీహోంమంత్రిణి శ్రీమతి వయొలెట్ ఆల్వా లోకసభలో ఒకప్రశ్నకు జవాబిచ్చారు.

మేడ్చల్ ప్రాంతంలో కరువు

మేడ్చల్, ఆగస్టు 17

వర్షాభావం వలన మేడ్చల్ చుట్టు ప్రక్కలగల 500 ఎకరాల మాగాణి భూమిలోను, వెయ్యి ఎకరాల మెట్ట భూమిలోను పంటలు దెబ్బతింటున్నాయి ఈభూములపాగుకు అవసరమైన నీరు ఉండే మేడ్చల్ చెరువు పూర్తిగా ఎండిపోయింది.

ఇంతేకాక పశుగ్రాసానికి కూడా లోటు కనిపిస్తున్నది. పశువులకు రోగాలు రాకుండా పశువైద్య శాఖవారు టీకాలు తీస్తున్నారు.

సెప్టెంబరు 19కి నెహ్రూ కరాచీ ప్రయాణం

కాశ్మీర్ సమస్యతో పాటు అన్నివిషయాలూ చర్చిస్తానని అయూబ్ ఖాన్ ప్రకటన

కరాచీ, ఆగస్టు 17

ఇండో- పాకిస్తాన్ కాల్వనీటి ఒప్పందంమీద సంతకాలుంచడానికయి భారత ప్రధాని శ్రీ నెహ్రూ సెప్టెంబరు 19 ప్రాంతాల కరాచీకి రాగలరని నేడు క్వెట్టాలో పాక్ అధ్యక్షుడు అయూబ్ ఖాన్ ప్రకటించాడు.

శ్రీ నెహ్రూ యీమాసు కరాచీ వచ్చిన సందర్భంగా కాశ్మీర్ సమస్యతో సహా అన్నివిషయాలూ తాను చర్చిస్తానని అయూబ్ పేర్కొన్నాడు సెప్టెంబరు 19 ప్రాంతాల తప్ప తనకు మరో సమయంలో తీరిక ఉండదని నెహ్రూ పాకిస్తాన్ ప్రభుత్వానికి వ్రాశారట అయితే యీ తేదీ పాకిస్తాన్‌కుఅనుకూలముగాలేదు అదేసమయానికి పాక్ ఆర్థికమంత్రి మహ్మద్ షోయబ్, విదేశాంగమంత్రి మంజూర్ ఖాదిర్‌లు విదేశ పర్యటనలకు పోనున్నారు. అయినా ఆ యిరువురు మంత్రులూ నెహ్రూరాక సందర్భంగా పర్యటనను వాయిదా వేసుకోవాల్సిందిగా తాను కోరానని అయూబ్ ఖాన్ చెప్పాడు.

ప్రధాని నెహ్రూ అతిథిగా తమ దేశంలో మకాంచేయడం తనకు సంతోషకరమయిన విషయమనీ ఆయన ఎన్నాళ్ళు ఉండదలిస్తే అన్నాళ్ళు ఉండవచ్చుననీ రాకపోకల సౌకర్యాల దృష్ట్యా ఒప్పందంపై సంతకాలు కరాచీలో జరిపితే మంచిదని భావించబడిందనీకూడా అయూబ్ ఖాన్ అన్నాడు.

ప్రధాని నెహ్రూఉంటే కరాచీలో మూడుదినాలకన్నా ఎక్కువ ఉండరట. ఢిల్లీలోని పాక్ హైకమీషనర్ పర్యటన వివరాల్ని ఢిల్లీ అధికారులతో చర్చిస్తున్నారు.

రాష్ట్రంలో కార్మిక పరిస్థితి

మే నెలలో 19 కొత్త ఫ్యాక్టరీల స్థాపన

హైదరాబాదు, ఆగస్టు 17

1960 వ సంవత్సరం మే నెలలో రాష్ట్రంలో 19 ఫ్యాక్టరీలు నెలకొల్పబడినవి. అందులో 154 కార్మికులకు ఉద్యోగాలు లభించినవి. రాష్ట్రంలోని ఫ్యాక్టరీలలో 19 సమ్మెలు జరిగినవి. ఈ సమ్మెల్లో 3738 మంది కార్మికులు పాల్గొన్నారు 129ప్రమాదములు జరిగి అందులో 8 గురు తీవ్రంగా గాయపడ్డారు. బట్టల మిల్లులలో గైర్ హాజరి 6.04 శాతమున్నూ, యింజనీరింగు పరిశ్రమలో 15.69 శాతం, సిగరెట్టు పరిశ్రమలో 15 59 శాతం కాగితపు పరిశ్రమలో 8.45 శాతము సిమెంటు పరిశ్రమలో 18 85 శాతము లెక్కకు వచ్చింది.

మొత్తంమీద రాష్ట్రంలో కార్మిక పరిస్థితి 1960 మే నెల ఆసాంతం శాంతియుతంగానే గడిచిందనవచ్చును. కాని అక్కడక్కడ కొన్ని సమ్మెలూ-లాకౌట్సూ మాత్రం తప్పలేదు. ఇందులో పేర్కొనదగిన "లాకౌట్సు" చిట్టి వలస జూట్ మిల్సులో జరిగిందిపోతే హైదరాబాదు ప్రాగాటూల్స్ కార్పొరేషన్‌లోనూ, నాగార్జున సాగర్‌లోనూ 18 (1) లేబరు చట్టం రీత్యా ఇందులో 2 వివాదాలు శాంతియుతంగా పరస్పర సుహృద్భావంతో పరిష్కరింపబడినవి.

పార్టీరహిత ప్రజాస్వామ్య మహాసభలు శ్రీ గోరా అధ్యక్షతను హైద్రాబాద్‌లో (రెసిడెన్సీ రోడ్‌లోని ప్రతాపగిరిక్లోతీలో) ది 20, 21, 22 లలో జరుగుతాయి. ఈ సభలను శ్రీ జయప్రకాశ్ నారాయణ్ ప్రారంభిస్తారు. బయటనుంచి వచ్చు ప్రతినిధులకు ఉచిత భోజన వసతి సౌకర్యాలు ఉంటాయి

పంజాబీ సూబాకు కమ్యూనిస్టుపార్టీమద్దతు

న్యూఢిల్లీ, ఆగస్టు 17

అకాలీ ఉద్యమము మత విషయకమైన దైనప్పటికీ భాషా రాష్ట్ర నిర్మాణ సిద్ధాంతాన్ని పంజాబ్ కు నిరాకరించరాదు కాబట్టి పంజాబును రెండు భాషారాష్ట్రాలుగా విభజించాలనీ అస్సాం కల్లోలాలపట్ల న్యాయ విచారణ జరిపించాలనీ గత 8 దినాలుగా సమావేశమౌతున్న కమ్యూనిస్టు కేంద్ర కార్యవర్గం నేడు రెండు తీర్మానాలు చేసింది. అస్సాంపై రౌండ్ టేబుల్ సమావేశాన్ని ప్రధాని నెహ్రూకు సూచించారు కూడా.

ఈవేళ అమృతసర్‌లో పంజాబీ సుబా డిక్టేటర్ సంత్ ఫతేసింగ్ ఒక ప్రకటనచేస్తూ తాము మెజార్టీకానీ మైనార్టీకానీ భాషా ప్రాతిపదికపై పంజాబీసుబా ఏర్పాటు కావలసినదే నన్నాడు

ఇండో-పాక్ సంగీత సాహిత్య నృత్య ఉత్సవాలు

హైద్రాబాదులో డిసెంబరులో

హైదరాబాదు, ఆగస్టు 17

హైద్రాబాదు జింఖానా రిక్రియేషన్ క్లబ్ హరు అంతర్జాతీయ సౌభ్రాత్రం, పంచశీలాదర్శాల్ని దృష్టిలో ఉంచుకొని వచ్చే డిసెంబరు మొదటివారంలో ఇండో-పాక్ సంగీత సాహిత్య నృత్యోత్సవాల్ని హైదరాబాదులో ఏర్పాటు చేస్తున్నారు.

దిలీప్‌కుమార్ అధ్యక్షతన జరిగే ఇండో- పాక్ ముషాయిరాకు నిగార్ సుల్తానా, మీనాకుమారి, నిమ్మి కమల్ అమ్రోహి, షాహిద్ సిద్దిఖి (కన్వీనర్) ఇతర ప్రముఖకవులు హాజరవుతారు.

ఈసంగీత నృత్యోత్సవాల్లో సుబ్బులక్ష్మి, రోషనారాబేగం, రసూలన్ బాయి, సూర్యకుమారి, అక్తర్ బేగం, బడేగులాం అలీఖాన్, సాలామన్, మజఖత్, ఘంటసాల వెంకటేశ్వరరావు, హాలీంజఫర్, కేరళ సోదరీమణులు, పద్మిని, రాగిణి, మినూ ముంతాజ్, కక్కూ, హెలెన్ మున్నగు వారు రానున్నారు.

బెంగాల్ కాందిశీకుల పునరావాస కృషి

కేంద్ర ప్రతినిధిగా అజ్మాయిషీకి శ్రీసేన్ నియామకం సంభవం

న్యూఢిల్లీ, ఆగస్టు 17

అస్సాంలో బెంగాల్ కాందిశీకుల పునరావాసకృషికి అజ్మాయిషీ వహించేందుకు భారత ప్రభుత్వం తన ప్రతినిధిగా కేంద్ర న్యాయమంత్రి శ్రీ ఎ. కె. సేన్‌ను నియమించగలదని తెలుస్తున్నది.

నల్లబండా ప్రదర్శనలు, శ్రీమతి ఇందిరాగాంధి కారుపై పశ్చిమ బెంగాల్‌లో ఒక చోట రాళ్ళు రువ్వడం మున్నగు సంఘటనల్ని నిరసిస్తూ యీ వ్యతిరేకోద్యమంలో కాంగ్రెసు వారు కూడా పాల్గొంటున్నందుకు కాంగ్రెసు పార్లమెంటరీవర్గాలు నేడునిచారాన్ని వ్యక్తం చేశాయి.

కోర్టులో భార్య ముక్కు కోసిన యువకుడు

రూర్కి, ఆగస్టు 17

తనభార్య తనకు వ్యతిరేకంగాఆమే ప్రియుని తరఫున సాక్ష్యమిచ్చినందున తేనె అమ్మేఒకయువకుడు మెజిస్ట్రేట్ కోర్టులోనే కత్తితీసి ఆమె ముక్కు కోశాడు. ఆమె భర్తను విడిచి కొన్ని నెలలుగా వేరుగా ఉంటున్నదట.

ప్రదేశ్ ఎన్నికల సంఘ ఏకగ్రీవ ఎన్నిక

శ్రేయోదాయకమని శ్రీ ఎం. ఎస్. రాజలింగం ప్రకటన

హైద్రాబాద్, ఆగస్టు 17

కాంగ్రెస్ సంస్థ శ్రేయస్సుదృష్ట్యా, దేశంలో ప్రజాస్వామిక శక్తుల అభివృద్ధిదృష్ట్యా ప్రదేశ్ కాంగ్రెసు ఎన్నికల సంఘం ఏకగ్రీవంగా ఎన్నుకోబడడమే వాంఛనీయమని యీవేళ శ్రీ ఎం. ఎస్. రాజలింగం(ఎం ఎల్. ఏ.) అభిప్రాయం వెల్లడించారు. ఎన్ని వ్యవహారం రాష్ట్రంలోని రాజకీయ వైఖరులపైన వివిధ గ్రూపుల పైన తగు ప్రభావాన్ని వేసిందని ఆయన ప్రస్తావించారు.

మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ కామరాజ నాడార్ మధ్యవర్తిత్వ ప్రయత్నాల అవసరంలేకుండానే ఏకగ్రీవ ఎన్నికను సాధించేందుకు తోడ్పడాలని ఆయన డెలిగేట్లకు విజ్ఞప్తి చేస్తున్నందుకయి ముఖ్యమంత్రి ఉపముఖ్యమంత్రుల కృషిని అభినందించారు

పవర్స్‌విచారణ ప్రారంభం

తననేరం ఒప్పుకోలు

మాస్కో, ఆగస్టు 17

అమెరికా గూఢచారి విమానం పైలెట్ ఫ్రాన్సిస్ గారీ పవర్స్ విచారణ యీవేళ భారత కాలమానం ప్రకారం మధ్యాహ్నం 12-30 లకు ప్రారంభమయింది. రెండు సెషన్లుగా విచారణసాగి తిరిగిరేపటికి వాయిదా పడింది.

పవర్స్ నేటివిచారణలో తన నేరాన్ని ఒప్పుకున్నాడు. రష్యనులు తననేమి హింసించలేదన్నాడు. తాను 63 వేల అడుగుల ఎత్తున ఎగిరితే విమాన విధ్వంసక శతఘ్నికి అందనని తన కల్నల్ చెప్పాడనీ కాని ఆ ఎత్తున ఎగురుతున్న ఎప్పుడే తన విమానాన్ని రష్యనులు కూల్చారనీ పవర్స్ అన్నాడు తాను టర్కీలోని అదనన్ నుంకి బయలుదేరి పెషావర్‌లో బహిరేన్‌లో ఆగినట్లు పవర్సు చెప్పాడు.

ఈ విచారణకు పవర్సు తలిదండ్రులు, భార్య, కృశ్చేవు కూతురు ఎలీనాలుకూడా హాజరయ్యారు.

విశాఖ పట్టణానికి సమీపాన రోడ్డు రైల్వే వంతెన

న్యూఢిల్లీ ఆగస్టు 17

విశాఖ పట్టణం రేవు ప్రాంతంలో చమురు శుద్ధికర్మాగారం, హిందూస్తాన్ షిప్ యార్డులకు వెళ్ళేమార్గంలో ఇప్పుడున్న వంతెన స్థానంలో కొత్త రోడ్డు రైల్వే వంతెనను నిర్మించాలని నిర్ణయించబడింది.

ఈ వేళ లోక్‌సభలో ఒక ప్రశ్నకు సమాధానం చెబుతూ కేంద్ర రవాణా, కమ్యూనికేషన్ల మంత్రిత్వశాఖలో స్టేటు మంత్రి, శ్రీ రాజ బహద్దూర్ ఈవిషయం తెలియజేశారు

నగరానికి నీటి కొరత రాన్నుదా?

గండిపేట, హుస్సేన్‌సాగరులలోని నీరు నెలరోజులలో సరిపోతుందట: తెలంగాణాలో వర్షాలు పూజ్యం

హైద్రాబాద్, ఆగస్టు 17

ఈ ప్రాంతంలో యీ సంవత్సరం వర్షాకాలం ప్రారంభమై నప్పటినుండీ యింతవరకూ ఆరంగుళాల వర్షమేపడింది. గత సంవత్సరం యిదే సమయానికి 16 అంగుళాలు, 1958 లో 17 అంగుళాల వర్షం పడింది.

తెలంగాణాలో సేద్యానికి ప్రధానమైన చెర్వులలో నీరు చాల కొద్దిగా ఉండటమో, అసలు లేకపోవడమో జరిగింది. విత్తనాలచల్లే కార్యక్రమం ఆలస్యమయింది. విత్తనాలు చల్లిన కొన్నిచోట్ల మొక్కలు ఎండిపోతున్నవి.

నగరానికి నీటి సరఫరా తగ్గించబడవచ్చు. నీరులభిస్తున్న ఉస్మాన్‌సాగర్ (గండిపేట) హిమాయత్ సాగర్‌లకు తగినంతవర్షం లభించలేదు. ప్రస్తుతం యీరెండుసరస్సులూ రోజుకు 4లోట్ల గ్యాలన్ల నీటిని సరఫరా చేస్తున్నవి. కాని యిది యీనెలాఖరువరకే కొనసాగుతుంది.

నవత్‌నగర్ పారిశ్రామిక వాడకు బల్లిగ్‌గార్డెన్సుకు డిస్టిల్ చేయని నీరు హుసేన్ సాగర్ నుండి సరఫరా అవుతున్నది. నెలవరకూ దీనికి యిబ్బంది ఉండదు. (పి. టి. ఐ.)

సంగీత నాటక అకాడమీ వ్యవహారాలు

న్యూఢిల్లీ, ఆగస్టు 17

సంగీత నాటక అకాడమి శోధకారి తరఫున, వైజ్ఞానిక పరిశోధనా, సాంస్కృతిక వ్యవహారాల మంత్రిత్వశాఖ శాఖాలుకు సహాయ ఆర్థిక సలహాదారు, సంగీతనాటక అకాడమీ వ్యవహారాలను గురించి విచారణ జరిపారనీ, సంగీత నాటక అకాడమి కార్యవర్గం ఆయననివేదికను పరిశీలించిన మీదట యీ కేసును యింకా దర్యాప్తుచేసే నిమిత్తము, ప్రత్యేక పోలీసు సంస్థకు అప్పగించాలని తీర్మానించిందనీ. దాని ప్రకారము కేసును వారికి నివేదించాగా, వారు దర్యాప్తులు ప్రారంభించినట్లు తెలుస్తున్నదనీ కేంద్ర వైజ్ఞానిక పరిశోధనా, సాంస్కృతిక వ్యవహారాలమంత్రి డా॥ హుమాయూన్ కబీర్ ఒక ప్రశ్నకు జవాబిస్తూ చెప్పారు.

రెండో ప్రణాళికలో బొగ్గులోటు ఉత్పత్తి

1931 అంతానికి భర్తీకాగలదని సర్దార్ స్వర్ణసింగ్

న్యూఢిల్లీ, ఆగస్టు 17

రెండో ప్రణాళికాంతానికి బొగ్గు ఉత్పత్తిలో 61 లక్షల టన్నుల తగ్గుదల అంచనా వేయబడుతున్నప్పటికీ 1961 అంతానికి ఆ లోటుఉత్పత్తి భర్తీకాగలదని నేడు లోక సభలో గనులు ఇంధనాలశాఖ మంత్రి సర్దార్ స్వర్ణసింగ్ తెలిపారు.

ఈతగ్గుదల 4.5 మిలియన్ టన్నుల వరకు ప్రభుత్వ యాజమాన్యాన గల బొగ్గు గనుల్లోనేఉండగలదట. రెండో ప్రణాళికలో బొగ్గు ఉత్పత్తి లక్ష్యం 61 మిలియన్ టన్నులు.

నేడు లోకసభలో జాతీయ బొగ్గు అభివృద్ధి కార్పొరేషన్ 58-59 సంవత్సర నివేదికపై చర్చ జరిగింది.

సికింద్రాబాదు కంటోన్మెంటు నిర్మాణ కార్యకర్తల మహాసభ

సికింద్రాబాద్, ఆగస్టు 17

సికింద్రాబాద్ కంటోన్మెంట్ నిర్మాణ,సాంఘిక కార్యకర్తల ప్రథమ మహాసభ ఆగస్టు 22, 23 తేదీలలో బొలారం సాధనా మందిర్ లో జరుగుతుంది.

సర్వోదయ నాయకుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ ఈ మహాసభకు ప్రారంభోత్సవం చేస్తారు.

ఖమ్మంలో నిరక్షరదీక్ష

ఖమ్మం, ఆగస్టు 17

హరిజన కుటుంబాలకు మొత్తం నలభైఐదింటికి 175 ఎకరాల భూమి కేటాయించినందుకు నిరసనగా ఖమ్మం వినోబానగర్‌లోని శ్రీ డి. గోపాల రెడ్డి ఆగస్టు 15 నుండి నిరక్షరదీక్ష ప్రారంభించినట్లు తెలుస్తున్నది.

యువకుని ఆత్మహత్య

బొలారం, ఆగస్టు 17

బొలారంలోని దోవతన్ బజారులోని తనఇంట ఉరిపోసుకొని 22 సంవత్సరాల గంగారాం అనుయువకుడు యీ మధ్యాహ్నం చనిపోయాడు.

శ్రీ శివరాజు వెంకట సుబ్బారావు (బుచ్చిబాబు) హైద్రాబాద్ రేడియో కేంద్రంనుండి పూనాకు బదిలీయై వెళ్ళిన సందర్భంలో 15 వ తేదీనాడు ఆంటనగరాల సాహితీ మిత్రులాయనకు విందొకటి ఏర్పాటు చేశారు. శ్రీయుతులు పోతుకూచి సాంబశివరావు, దాశరథి, కోరంకి దక్షిణామూర్తి ప్రసంగించారు,

నగరంలో శ్రీకృష్ణజయంతి

ఉభయ నగరాలలో వివిధ సంస్థలు శ్రీకృష్ణజయంతిని జరుపుకొన్నవి. అలియాబాదులో స్టడీసర్కిల్ వారు శ్రీ రామవాచారి అధ్యక్షతలో పూజ, అరతి,భజనలతో ఉత్సవాన్ని జరిపారు. యాదవకులంవారు ప్రతాపగిర్జీకోటలో కృష్ణజన్మాష్టమిని జరిపారు సహకారమంత్రి శ్రీ కల్లూరి చంద్రమౌళి "గోపూజ" జరిపారు.మహాజన సమాజము కార్యవర్గం శ్రీమతి సంగంలక్ష్మీబాయి, (ఎం. పి.) అధ్యక్షతలో సమావేశమై యాదవకులంవారి పురోవృద్ధికి ఒక కార్యక్రమాన్ని ఆమోదించారు. సాయంత్రము శ్రీ దివాకర్ వెంకటావధాని "గీత" గురించి ప్రసంగించారు.

ప్రభుత్వోద్యోగుల సంక్షేమం

బ్రిటన్‌లోవలె సంయుక్త సలహాసంఘాల్ని నెలకొల్పు భారత ప్రభుత్వ నిర్ణయం

లోకసభలో పంత్ వెల్లడి

న్యూఢిల్లీ, ఆగస్టు 17

ప్రభుత్వోద్యోగుల సంక్షేమానికి సంబంధించిన అంశాల పరిష్కారానికి సంయుక్త సలహా యంత్రాంగాన్ని నెలకొల్పాలని భారత ప్రభుత్వం నిర్ణయించినట్లు హోం మంత్రి పంత్ నేడు శ్రీ ఎస్. అర్ సీగి ప్రశ్నకు జవాబిస్తూ చెప్పారు.

బ్రిటన్‌లోని సివిల్ కౌన్సిల్స్‌నమూనాలో యీ సంయుక్త సలహా సంఘాలు నెలకొల్పబడుతాయని శ్రీ పెన్రీ ప్రశ్నకాయన జవాబిచ్చారు.

రైల్వేలకొకటి (వర్కుషాపులతో సహా), యితర వర్కు షాపులకొకటి, యితర ఉద్యోగులకు మరొకటి- మొత్తం మూడు కౌన్సిల్స్ ఉండవచ్చునని పంత్ అన్నారు.

ఆ కౌన్సిళ్ళు ఉద్యోగుల సంక్షేమ తదితర అంశాల్ని గురించి సలహాలు, రాయబారాలు, రాజీ చర్చలుకూడ జరుపుతవని మంత్రి వివరించారు ప్రభుత్వం ఒక అంశాన్ని పార్లమెంటు ముందుకు తేవాలనుకుంటే తప్పించి రాజీ చర్చల్ని సాధారణంగా ప్రభుత్వం ఆమోదిస్తుందన్నారు అందులో ఉద్యోగుల ప్రతినిధుల్ని ఏదో విధంగా ఎన్నుకోవడం జరుగుతుందని పంత్ అన్నారు-

శ్రీ ఆత్మహత్య

సికింద్రాబాదు, ఆగస్టు 17

ఆగస్టు 15 వ తేదీ రాత్రి అల్వాల్‌లోని ఒక దర్జీ భార్య భోజమ్మ (23) తన యింటి వద్దగల దేవాలయం సమీపంలోని ఒక బావిలోపడి ఆత్మహత్య చేసుకొన్నది. గృహకలహే ఆత్మహత్యకు కారణమని కనబడుతున్నది ఆమెకొక కుమారుడున్నాడు.

రెండోప్రణాళిక తుది యేడాది కేటాయింపు

రు 3.25 కోట్లు హెచ్చించబడినట్లు

ప్లానింగ్ మంత్రి వెల్లడి: వివిధశాఖలకు పంపిణీ

హైదరాబాద్, ఆగస్టు 17

1961-62 సంవత్సరం (ద్వితీయ ప్రణాళికలోని చివరి సంవత్సరం)కు రాష్ట్ర ప్రణాళికకు కేటాయింపు రు. 3 25 కోట్లు పెంచబడిందని ప్లానింగ్ మంత్రి శ్రీ పిడతల రంగారెడ్డి నేడు పత్రికలకు తెలియజేశారు. అంటే మొత్తం కేటాయింపు రు. 47.29 కోట్లు

అదనపు కేటాయింపులో రు.1కోటి నాగార్జునసాగర్ ప్రాజక్టుకు, రు 75 లక్షలు విద్యుచ్ఛక్తిప్రాజక్టులకు రు 50 లక్షలు పెద్యూల్డు తెగల సంక్షేమానికి వినియోగించబడుతాయనీ ఆయన అన్నారు రు. 6 లక్షలు రోడ్ల నిర్మాణానికి మత్స్యశాఖ డైరెక్టరుకు రు 8 లక్షలు జంతు ప్రదర్శనశాల, కాఫీ తోటలు, అడవులలో రోడ్లకు అడవుల ప్రధాన రక్షణాధికారికి రు 6 లక్షలు డైరీఫారాలు, కృత్రిమ సంతానోత్పత్తికిపశుసంవర్ధక శాఖ డైరెక్టర్‌కు రు.25లక్షలు భూమ్యభివృద్ధికి వ్యవసాయశాఖ డైరెక్టర్‌కు రు 15లక్షలు విద్యాశాఖ డైరెక్టరుకు రు 15లక్షలు కేటాయించబడుతాయన్నారు. వైద్య కళాశాల భవనాలకు రు 8 లక్షలు, గ్రామలఘు పరిశ్రమలకు రు. 12 లక్షలు. మునిసిపాలిటీలు, పంచాయతీల అభివృద్ధికి రు. 5 లక్షలు వినియోగించబడును.

వివిధశాఖల కార్యక్రమాలు బడ్జెట్ లో సమీక్షించబడి అవసరమైతే కేటాయింపులు మార్చబడుతాయన్నారు.

వాణిజ్య ప్రదర్శనకు విచిత్ర యంత్రాలు

లండన్, ఆగస్టు 17

బ్రిటిషియా (లండన్)లో అక్టోబరు 3వ తేదీనుంచి 12వ తేదీ దాకా జరిగే వాణిజ్య నిర్వహణ 48వ ప్రదర్శనలో నిమిషానికి వెయ్యి పదాలను నకలుచేసే టెలిప్రింటర్‌ను చూపిస్తారు విశిష్టతలో టెలిప్రింటర్‌లను తయారుచేసే పెద్ద సంస్థలలో ఒకటి దీనిని తయారు చేసినది. ఆపరేటర్ ఒక బొత్తాము ఒత్తగానే కావలసిన భోగట్టాతో కావలసిన త్రాడు వస్తుంది. తంత్రులలో ఒక్కొక దానిలో 60,000ల కార్డులుంటవి.

పౌ॥ 1 నోట్లు 300 దాకా పెట్టడానికి వీలుండే వేతనాల బట్వాడా యంత్రం మరొకటి. బొత్తాము ఒత్తితే అవసరమైనన్ని నోట్లు బట్వాడా అవుతవి

(మనిషి అవసరం లేకుండా) పదిలైన్‌లమీద రహస్యంగా టెలిఫోన్‌లో మాట్లాడడానికి ఉపయోగపడే ఆటోమాటిక్ టెలిఫోన్ ఎక్స్‌ఛేంజ్ మరొకటి. ఇది మామూలుగా పౌరులు అమర్చుకునేది పబ్లిక్ ఆటోమాటిక్ ఎక్స్‌ఛేంజ్ మాదిరిగానే ఉంటుంది.

సాంస్కృతిక సంస్థల భవన నిర్మాణానికి గ్రాంటులు

రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా దరఖాస్తులు పంపుకోవాలని ప్రకటన

న్యూఢిల్లీ, ఆగస్టు 17

సాంస్కృతిక సంస్థలకు భవనాలు నిర్మించుకునేందుకు గ్రాంటులిచ్చేందుకుగాను భారత ప్రభుత్వం యీ మధ్యనే ఒక పథకం ప్రకటించింది.

నృత్య, సంగీత, నాటక రంగాలలోనూ, భారతీయ శాస్త్రం, సాహిత్యం, లలిత కళలు-యీ మొదలైన రంగాలలోనూ కృషిచేసే సాంస్కృతిక సంస్థలన్నిటికీ యీ పథకం క్రింద సహాయం లభిస్తుంది. అయితే, విశ్వవిద్యాలయాల నిర్వహణలో వున్న సంస్థలకు యీ గ్రాంటు లివ్వబడవు.

కనీసం మూడు సంవత్సరాల నుంచీ పనిచేస్తూ, రిజిస్టరు కాబడిన యే సంస్థ అయినా యీ పథకం క్రింద గ్రాంటు పొందవచ్చును. ఈ గ్రాంటులుకోసం దరఖాస్తులు పెట్టుకోదలచిన సాంస్కృతిక సంస్థలు తమ దరఖాస్తులు కేంద్ర శాస్త్ర పరిశోధనల, సాంస్కృతిక వ్యవహారాల మంత్రిత్వశాఖకు 1960 అక్టోబరు 15వ తేదీలోగా, అందేటట్లు రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా పంపుకోవాలి. అవి కోరిన పక్షంలో, ఆ దరఖాస్తు ప్రతి నొకదానిని సూటిగా కేంద్ర శాస్త్ర పరిశోధనల, సాంస్కృతిక వ్యవహారాల మంత్రిత్వశాఖకు ముందుగా పంపుకోవచ్చును.

ద్రవ్యాపహరణకు ఒకసంవత్సరం జైలుశిక్ష

న్యూఢిల్లీ, ఆగస్టు 17

వైజ్ఞానిక పరిశోధనా, సాంస్కృతిక వ్యవహారాల మంత్రిత్వశాఖ శాలూకు పురావస్తుశాఖలో అప్పర్ డివిజను గుమాస్తా - అకౌంటెంటుగా పనిచేస్తున్న శ్రీ రాజ్‌కిషోర్ అంబ్లేకు రెండు నేరాలకుగాను చెరో ఏడాది కఠినశిక్ష విధించారు. అయితే ఈ రెండు శిక్షలు ఒకదానితర్వాత ఒకటిగా కాక ఏకకాలంలో అమలుజరుగుతాయి. దొంగపత్రాలు సృష్టించి డబ్బు తీసుకొని ఆసొమ్మును కాజేశాడని ముద్దాయిపై నేరం ఆరోపించారు.

పోయిన యౌవనము

మరియు ఆరోగ్యమును సంపాదించి మళ్ళీ తమ జీవితానందమును యోగ్యతను సంపాదించుకొనుటకు నేడే సుప్రసిద్ధ డాక్టరు చౌహాన్ గారితో వెంటనే సంప్రదించండి. డాక్టర్ గారు తమ 40 సంవత్సరాల దివ్యానుభవముతో నిరాశచెందిన వేలకొలది యువకులకుజీవించ దారికి ఇచ్చినను, ఉత్సాహాన్ని కలుగజేశారు. ఈ సువర్ణావకాశమువల్ల లాభము పొందండి. స్త్రీ పురుషులకు ఉన్న గుప్త వ్యాధులను గూడా నమ్మకంగా బాగుచేశారు.

సంప్రదింపులకు సమయాలు: ఉ॥ 8 గం॥ నుంచి రాత్రి 8 వరకు

కుల్దీప్ మెడికల్ హాల్, నాంపల్లిచమన్ పబ్లిక్ గార్డెన్ రోడ్ హైదరాబాదు.

శార్వరి సం॥ శ్రావణ బ॥ పంచమి ఉ 6-33 అర్ధరాత్రి దా॥ 7-9 వర్జ్యం లేదు.
(శాలివాహన శకము: 27-5-1882)
1960 ఆగస్టు 18 గురువారము

"చోరులచేఁ జెడకుండఁ
గ్రూరులచేఁ జావకుండఁ
గువలయజనులన్
జారులచేఁ బడకుండ
ధరారమణుఁడు నేర్పు
గలిగి రక్షింపఁ దగున్."

-భారతము (శాంతి)

గోలకొండపత్రిక

ఫోన్. నెం. 3280

1960 ఆగస్టు 18
గురువారము

విశ్వవిద్యాలయాలలో బోధనాభాష

లోకసభలో విశ్వవిద్యాలయాల గ్రాంట్సు కమిషన్ నివేదికమీద జరిగిన చర్చ సందర్భమున విశ్వవిద్యాలయాలలో బోధనాభాష విషయమై ప్రస్తావనలు జరిగినవి. మన దేశములో యీ విషయమై తీవ్రమైన అభిప్రాయాలు వ్యాపించియున్నవి. తత్క్షణమే ప్రాంతీయ భాషలద్వారా విశ్వవిద్యాలయాలయందు బోధన జరుగవలెనని కొందరు ఉద్ఘాటించుచుండగా మరికొందరు ఇంగ్లీషు భాషయే బోధనా భాషగా సర్వదా యుండవలెనని ఉద్ఘాటించుచున్నారు. కొంచెము శాంతముగా ఆలోచించినచో, యీ రెండు అభిప్రాయాలు కూడ సరియైనవి కావని నిస్సందేహముగా చెప్పవచ్చును. బోధనా భాషను గూర్చి ఉద్రేకాలను దూరముగానుంచి ప్రశాంతముగా ఆలోచించవలసి యుండును. ఈ మధ్య మద్రాసు విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షులకును, మద్రాసు ప్రభుత్వానికిని కలిగిన తీవ్ర అభిప్రాయభేదాలు నేటి పరిస్థితిని చక్కగా వివరించుచున్నవి.

లోకసభలో జరిగిన చర్చకు సమాధానము యిచ్చుచు కేంద్ర విద్యామంత్రి డాక్టర్ శ్రీమాలి గారు వెల్లడిచేసిన అభిప్రాయాలు వాస్తవిక దృక్పథమును సూచించుచున్నవి. ఇంగ్లీషు నుండి ప్రాంతీయ భాషలకు బోధనను మార్చునప్పుడు, అందుకు కావలసిన సౌకర్యాలన్నింటిని చేసుకొనవలసియుండును. ఈనాడున్నిటికన్న ప్రధానమైన సమస్య యిదియే. అందుచేత పాఠ్యపుస్తకాల మొదలైన వాఙ్మయమును ప్రాంతీయ భాషలలో సిద్ధము చేయనంత వరకు బోధనాభాషను మార్చుట సాధ్యము కాదని డాక్టర్ శ్రీ మాలి గారు ఉద్ఘాటించియున్నారు. ఈ ఉద్ఘాటన సమంజసమైనదని చెప్పవచ్చును. ప్రాంతీయ భాషలను ప్రోత్సహించుట ప్రభుత్వ విధానమై యున్నది. నేడు గాకున్న రేపైనను, కొంచెమాలస్యముగనైనప్పటికిని విశ్వవిద్యాలయాలయందు ప్రాంతీయ భాషల ద్వారా బోధన జరుగకతప్పదు. కాని యీ కార్యము ఒక క్రమపద్ధతిలో జరుగవలసియుండును. ఇందులో తొందరపడి ప్రయోజనము లేదు. తొందరపాటువలన విద్యార్థులకు లాభముకన్న నష్టమే యెక్కువ జరుగగల ప్రమాదము గోచరించుచున్నది. ఇప్పుడు మనదేశములో విద్యాప్రమాణాలనుగూర్చి తీవ్ర అసంతృప్తి వ్యాపించియున్నది. విశ్వవిద్యాలయ పట్టభద్రులపై సర్వత్ర అజ్ఞానము ప్రసిద్ధముగా నున్నది. కావున విద్యాప్రమాణాలను అభివృద్ధి చేయవలసిన ఆవశ్యకత కలదు. ఈ ఆవశ్యకతను గుర్తించక భాషాభిమానముతో తత్క్షణమే, తగిన సదుపాయాలు లేని పరిస్థితిలో ప్రాంతీయ భాషలను బోధనా భాషలుగా చేసినచో కలుగగల హానినిగూర్చి బాగుగా ఆలోచించవలసి యుండును. ఈ దృష్టితో డాక్టర్ శ్రీమాలిగారు గావించిన ప్రకటన హర్షించదగియున్నది.

డాక్టర్ శ్రీ మాలి గారు తమ ప్రసంగములో పాఠ్యపుస్తకాలు మొదలైన వాఙ్మయమును ప్రాంతీయ భాషలలో పరివర్తనజేయు కృషిపట్ల ప్రభుత్వము శ్రద్ధతీసికొను చున్నదని ప్రకటించినారు. ఈకృషి విజయవంతమై, ప్రాంతీయ భాషలకు విశ్వవిద్యాలయ స్థాయిలో తగు స్థానము లభించుటకు తోడ్పడగలదని ఆశించు చున్నాము. హిందీభాషలో పాఠ్య పుస్తకాలను సిద్ధముచేయు విషయమై కేంద్ర ప్రభుత్వము శ్రద్ధ తీసుకొనుచున్నది. ఇదే విధముగా ప్రాంతీయ భాషలలో కూడ భాషాంతరీకరణ ప్రయత్నాలు జరుగవలసియుండును. డాక్టర్ శ్రీమాలిగారు, యీవిషయమై ప్రస్తావించి, యీ కార్యము కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు పరస్పరసహకారముతో నిర్వహించవలసి యుండునని తెలిపినారు. రాష్ట్ర ప్రభుత్వాలు మరియు విభిన్న విశ్వవిద్యాలయాలు తమ ప్రాంతీయ భాషలలో పాఠ్యపుస్తకాలను పరివర్తించుటకు ప్రత్యేక కృషిని గావించవలసి యుండును. ఈ కృషి యొక్క విజయము మీదనే ప్రాంతీయ భాషలను బోధనా భాషలుగా చేయు సమస్యా పరిష్కారము ఆధారపడియున్నది.

కొంత కాలము నుండి గుజరాత్ విశ్వవిద్యాలయములో యీ విషయమై తీవ్ర వాదోపవాదాలు జరుగుచు, తుదకు ఆ విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షులు తమ పదవికి రాజీనామా యిచ్చుట కూడ జరిగినది. గుజరాత్ విశ్వవిద్యాలయ సెనేటు సమావేశములో యీ సమస్య చర్చకువచ్చి, మరొక పది సంవత్సరాలపాటు ఇంగ్లీషు భాషనే బోధనా భాషగా స్వీకరించవలసియుండునని తీర్మానించబడినది. ఈ పది సంవత్సరాలలో పాఠ్య పుస్తకాలను సిద్ధముచేసికొనుట జరుగగలదు. గుజరాత్ విశ్వవిద్యాలయము గావించిన నిర్ణయము యితర విశ్వవిద్యాలయాలు కూడ గమనించదగి యున్నది. ప్రాంతీయ భాషలను కొంత కాలము తరువాత బోధనా భాషలుగా స్వీకరించిన పిమ్మట గూడ, ఇంగ్లీషుభాషకు విశ్వవిద్యాలయ ప్రణాళికలో ముఖ్య స్థానము ఉండక తప్పదు. ప్రపంచ విజ్ఞానముతో పరిచయము కలిగించుకొనుట కొరకు ఇంగ్లీషుభాషమిక్కిలి ఉపయుక్తమైన సాధనము. కొన్ని సంవత్సరాలనుండి మన దేశానికి ఇంగ్లీషుభాషతో మంచి పరిచయము యేర్పడినది. ఈపరిచయము ఫలితమైన సౌకర్యమును వదలుకొనుట వివేకము కాజాలదు. రష్యా మొదలైన దేశాలలో గూడ ఇంగ్లీషుభాషను అభ్యసించుట జరుగుచున్నది. అందుచేత ఇంగ్లీషుమీద విద్వేషము సరియైనది కాదు. భవిష్యత్తులో యేదో యొక విదేశభాషను ఉన్నత విద్యాస్థాయిలో నిర్బంధ పఠనీయము చేసికొనక తప్పదు. అందుకు సర్వవిధాల అత్యంత ఉపయోగకరమైనది ఇంగ్లీషు భాష.

ధరల స్థిరీకరణకై మార్కెట్‌కు 20 వేలటన్నుల బియ్యంవిడుదల

రాజధానిలో 111 సరసధర షాపులు; యింకా వివిధజిల్లాలలో 172షాపులు నెలకొల్పేసంకల్పం

హైదరాబాద్, ఆగస్టు 17

జూలై నుండి అక్టోబరు వరకూ తిండిగింజల కొరత ఉంటుంది గనుక ఆ కాలంలో ధరల స్థిరీకరణకై మార్కెట్‌లోని వ్యాపారుల ద్వారా 20,000 టన్నుల బియ్యాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విడుదల చేసింది.

ఈ సరసధరల షాపులకుతోడుగా పారిశ్రామిక ప్రాంతాలలోనూ, కాటక ప్రాంతాలలోనూ షాపుల్ని తెరచి కంట్రోలు ధరలకు బియ్యాన్ని అమ్మడం జరుగుతుంది.

వివిధ జిల్లాలలో 172 సరసధర షాపుల్ని తెరవడానికి ప్రభుత్వం లోగడనే ఉత్తర్వు చేసింది. మరికొన్ని షాపులు త్వరలో తెరవబడే అవకాశము ఉంది.

రాష్ట్ర రాజధానిలో 111 సరసధరషాపులు పనిచేస్తున్నవి. బియ్యాన్ని, యితర వస్తువుల్ని పంపిణీ చేయడానికి 15 వినియోగదార్ల సహకార సంఘాలు రిజిస్టర్ అయినవి.

కేంద్ర ప్రభుత్వం సరఫరా చేసిన 25,000 టన్నుల బియ్యం సరసధరల షాపులన్నిటికీ పంపిణీ చేయబడింది. కేంద్ర గోదాములలో ఉన్న మధ్యప్రదేశ్, మద్రాసు రాష్ట్రాల బియ్యం యిక సరసధరల షాపులకు తరలించబడుతుంది హైదరాబాద్‌లోని కేంద్ర గోదాములు తెలంగాణ ప్రాంతాలకు తమ నిల్వల్ని విడుదల చేస్తాయి.

రాష్ట్ర ప్రభుత్వానికి మరో 25,000 టన్నుల కోటాను కేంద్ర ప్రభుత్వం వాగ్దానం చేసింది.

రాష్ట్రంలో వర్షాలు లేక పంటలకు నష్టం కలుగుతున్న దృష్ట్యా యీ రాష్ట్రం నుండి బియ్యాన్ని యితర రాష్ట్రాలకు ఎగుమతి చేయకుండా నిరోధించాలని రాష్ట్ర ప్రభుత్వము కేంద్రాన్ని కోరగలదని నిన్న మంత్రి శ్రీ రామచంద్రారెడ్డి చెప్పడం పాఠకులకు విదితమే.

ప్రధానితోకలిసి కూర్చొని తేనీరు సేవించిన నౌకర్లు

న్యూఢిల్లీ, ఆగస్టు 17

భారతస్వాతంత్ర్యదినోత్సవ సందర్భంగా నిన్న సాయంత్రం జరిగిన ఒక అల్పాహారవిందులో ప్రధాని నెహ్రూతోపాటు ఒక స్వీపర్, ఒకబట్లర్, ఒక చౌకీదారుకూడా ఒకేటేబుల్ వద్ద కూర్చుండి తేనీరు సేవించారు. వెస్టర్న్ కోర్టులో రాజ్యసభా సభ్యుడు అక్బరలీఖాన్ యీ విందు ఏర్పాటుచేసి నౌకర్లను కూడాపిలిచారు. ప్రధాని ఆ నౌకర్లతో అరమరికలేకుండా కలిసి తిరిగి వారి కష్టనిష్ఠురాల్ని గూర్చి కనుగొన్నారు. ప్రధాని ప్రక్కనే కూర్చున్న సాగర్ అను చౌకీదార్ (70) తాను ప్రధానిని దగ్గరగాచూసి ఆయనతో ముచ్చటించిన యీ రోజు తనజీవితంలో సుఖప్రదమైనరోజన్నారు. రాజ్యసభ పి.ఎస్.పి. నాయకుడు శ్రీ గంగాశరణసిన్హా, మాజీ కేంద్ర మంత్రి శ్రీ మోహన్‌లాల్ సక్సేనాలు నౌకర్లకుటీ"సర్వ్" చేశారు.

నిన్న స్వాతంత్ర్య దినోత్సవ సందర్భాన ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో ఉపరాష్ట్రపతి డా॥ రాధాకృష్ణన్, మద్రాసు రాజభవన్‌లో రాష్ట్రపతి డా॥ప్రసాదులు విందుజేశారు.

గ్రామసేవాసంఘం చేస్తున్న ప్రజాసేవ

స్వాతంత్ర్యదినోత్సవసభలో ప్రముఖుల ప్రశంస

పిఠాపురం, ఆగస్టు 17

గ్రామసేవా సంఘ కార్యాలయం వద్ద స్వాతంత్ర్య వార్షికోత్సవం వైభవంగా జరుపబడింది. స్థానిక శాసన సభ్యులు శ్రీ పేరేటి తమ్మిరాజుఅధ్యక్షత వహించారు. ప్రముఖ కాంగ్రెస్ నాయకులు శ్రీ రాజా వత్సవాయి రామజగపతిరాజు బహద్దూర్ జండాను ఎగురవేస్తూ చరిత్ర ప్రసిద్ధమైన పిఠాపురంలో రాజకీయాలకు అతీతంగా ఉంటూ స్వాతంత్ర్య సముపార్జన నాటి నుండి గ్రామసేవా సంఘం ప్రజలకై నందిన కార్యక్రమాలలో ఆసక్తిని చూపుతూ రాజకీయ స్వార్థపరుల ఆక్రమణలు, దోపిడీలనూ అడుగడుగునా ఎదిరించి ప్రజాదరణగల పటిష్ఠమయిన సంస్థగా రూపొందటం పిఠాపురంప్రజల అదృష్టమన్నారు. గ్రామసేవాసంఘం ఒక జగన్నాథరథం లాంటిది. ఈ రథచక్రాలక్రింద మోసకారులు, ప్రజాద్రోహులు, అభివృద్ధి నిరోధకులు నలిగిపోక తప్పదని రాజు గారన్నారు.

శ్రీ వడ్లమూరి లక్ష్మణ స్వామి ప్రసంగిస్తూ గ్రామసేవాసంఘం ప్రజలదనీ, దానిబలం ప్రజలకేమానికిప్రజల నిదర్శనమని చెబుతూ స్వాతంత్ర్య భారతదేశంలో జాతీయపతాక గౌరవాన్ని, దేశాధినేత నెహ్రూను గ్రామసేవాసంఘం బలపరుస్తుందన్నారు.

అధ్యక్షతవహించిన శ్రీతమ్మిరాజు తన ప్రసంగంలో స్వర్గీయ వాడ్రేవు గోపాలకృష్ణవంటి ప్రముఖుల తరువాత గ్రామసేవా సంఘం బాధ్యతలు మరింత పెరిగాయనీ, ప్రజావసరాలు యిక యీ సంఘంద్వారానే తీరాలనీ అన్నారు. ప్రజలు గ్రామసేవా సంఘాన్ని బలపర్చడం ద్వారా దాని ప్రయోజనాన్ని పొందాలన్నారు.

కార్యదర్శి శ్రీ వై. విభద్రం వందనసమర్పణం గావించారు. అధ్యక్షుడు శ్రీ వాడ్రేవు పార్థసారథి మిఠాయిపంచారు.

ఇండియాకు బ్రిటన్ రు.13.33 కోట్లబుణం

ఢిల్లీలో ఒప్పందంపై సంతకాలు

కొత్తఢిల్లీ, ఆగస్టు 17

భారతప్రభుత్వానికి బ్రిటిష్ ప్రభుత్వం రూ. 13.33 కోట్ల మేరకు పరపతి సౌకర్యాల్ని కల్పిస్తున్నది. ఈ సందర్భంగా ఒకఒప్పందంపై నేటి ఉదయం ఇక్కడ సంతకాలు జరిగాయి. బ్రిటన్ ఇచ్చే ఈఋణంపై వడ్డీ 6 1/8 శాతం ఉంటుంది, అప్పులో మూడింట ఒకవంతు పదేండ్లలోగాను మిగతా రెండు వంతులు ఇరువదేండ్లలోగాను చెల్లించాలి.

భారత దేశంలో 12 వేల చైనీయులు

దేశం విడిచి పొమ్మని అందులో 34 గురికి ఆదేశం

న్యూఢిల్లీ, ఆగస్టు 17

దేశం విడిచి వెళ్ళుమని యిటీవల 34 గురు చైనీయులు కోరబడినారని హోంమంత్రి పండిట్ గోవింద వల్లభ్ పంత్ నేడు లోకసభలో డా॥ రాం సుభాగ్‌సింగ్ ప్రశ్నకు జవాబిస్తూ చెప్పారు.

దుర్చర్యలకు పాల్పడిన చైనీయులెందరు దేశం విడిచి పోవాలని ఆదేశించబడినారని డా॥ సింగ్ ప్రశ్నించారు.

శ్రీ డి. సి. శర్మ ప్రభృతుల ప్రశ్నకు జవాబిస్తూ భారతదేశంలో 1950 ఆగస్టు 1 నాటికి రిజిస్టరయిన చైనాజాతీయుల సంఖ్య 12,378 అనీ అందులో 3,601 మందికి కుమింటాంగ్ పాస్ పోర్టులున్నవనీ మంత్రి అన్నారు. భారత పౌరసత్వాన్ని కోరుతూ 66 గురు ప్రభుత్వానికి దరఖాస్తులు పంపారు.

పశ్చిమ బెంగాల్‌లో 8,338 గురు చైనీయులున్నారు.

ప్రభుత్వం కొందరి గూఢచారి చర్యల్ని కనిపెట్టి చూస్తున్నదని హోంమంత్రి అన్నారు.

తోళ్ళ పరిశ్రమకు సంబంధించిన ఉన్నతాధికార సంఘ నివేదిక 15వ తేదీన గ్రీన్‌లాండ్స్‌లో సమర్పించబడింది సంఘ అధ్యక్షుడు డాక్టర్ నాయుడమ్మ, లఘు పరిశ్రమల మంత్రి శ్రీ కొండా లక్ష్మణ్, ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య ప్రభృతులు చిత్రంలో కలరు.

ఆసియా-ఆఫ్రికావిద్యార్థుల్ని లొంగదీసే రష్యాఉద్యమం

ప్రజావిశ్వవిద్యాలయంలో చేర్చుకొనే విద్యార్థుల ఎంపికలో అవకతవకలు

వియన్నా, ఆగస్టు 17

తాను నెలకొల్పిన ఆఫ్రికా విద్యార్థి సంఘాన్ని సోవియట్ ప్రచారానికివినియోగించడానికి అంగీకరించలేదనీ, విశ్వవిద్యాలయ అధికారులు ఆఫ్రికన్లపట్ల వర్ణవిచక్షణను పాటించినందుకు నిరసన తెలిపాడనీ ఉగండాకు చెందిన ఒక విద్యార్థిని మాస్కోవిశ్వవిద్యాలయం యిటీవల బహిష్కరించినది. ఐక్య రాజ్యసమితి పథకంపై అతడు మాస్కోలో చదువుతున్నాడు.

మాస్కోలో నెలకొల్ప బడుతున్న ప్రజామైత్రి విశ్వవిద్యాలయంలోచేరే ఆఫ్రికా-ఆసియా విద్యార్థులు రష్యా విద్యార్థులతో సంబంధంలేకుండా ఉంటానీ అధికారికంగా సోవియట్ యూనియన్ ప్రకటించినది ఆ విశ్వవిద్యాలయం మాస్కో విద్యాలయాలకు దూరంగా ఒకమూల నెలకొల్పబడుతున్నది. అక్కడి పడంతస్థుల భవనంలో ఉండే విదేశీవిద్యార్థులకు మాస్కోయువకుల్ని రోజూ కలసే అవకాశం ఉండదు.

ఆ విశ్వవిద్యాలయంలో చేరడానికి చాల ఎక్కువ దరఖాస్తులు వచ్చినట్లు ప్రచారంజరుగుతున్నది అయితే యీసంవత్సరం 5 0మంది చేర్చుకోబడుతారని ప్రకటించబడింది.

(అమెరికా బ్రిటన్‌లలో 90000 మంది విదేశీయ విద్యార్థులుండగా రష్యాలో 9 0మందే ఉన్నారు).

న్నేహరాజ్యాలలోని విద్యాసంస్థల ద్వారా ఎన్నికైనవారిని ఆ విశ్వవిద్యాలయంలో చేర్చుకొనే ప్రయత్నం జరగలేదు నేపాల్ విద్యాశాఖతో సంప్రదించకుండానే ఖాట్మాండులోని సోవియటు రాయబారి కార్యాలయం విద్యార్థుల్ని చేర్చుకొంటున్నదని నేపాల్ ప్రభుత్వం ఫిర్యాదు చేసింది కూడా.

స్వాతంత్ర్య పరిరక్షణ బాధ్యత

యువతరానికి శ్రీ ఆత్మకూరి గోవిందాచార్యులు విజ్ఞప్తి

హైదరాబాద్, ఆగస్టు 17

నాంపల్లిరెడ్‌హిల్స్‌లోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థినులు నాంపల్లి మున్సిపల్ పార్కులో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో పాల్గొన్నారు. మేయర్ శ్రీ వేదప్రకాశ్ దుసాజ్ పతాకాన్ని ఎగురవేస్తూ ప్రధానినెహ్రూ సందేశాన్ని అందజేశారు.

ఆ తరువాత పాఠశాల ఆవరణలో విద్యార్థినులు, ఉపాధ్యాయినుల సమావేశం జరిగింది. శ్రీ అక్కిరెడ్డి జానకి రామారావు జాతీయ పతాకాన్ని ఎగురవేస్తూ స్వాతంత్ర్య దినప్రాధాన్యతను, స్వాతంత్ర్య సాధనకు జరిగిన సమరాన్ని యీ 13 పండ్లలో జరిగిన ప్రజాశాక్త్యుదయాన్ని సమీక్షించారు.

గాంధీజీతో స్వాతంత్ర్యసమరంలో పాల్గొన్న రాజకీయ నాయకుడు, మహాకవి అయిన శ్రీ ఆత్మకూరి గోవిందాచార్యులు ఆతరువాత ప్రసంగిస్తూ స్వరాజ్యసాధనకు ఎంతమంది ఎన్నిపాట్లు పడినదీ వివరించి ఏ పరిస్థితులలోనూ స్వాతంత్ర్యాన్ని కోల్పోకుండా కాపాడుకోవాలని యువతరం వారికి విజ్ఞప్తిచేశారు.

వినోద కార్యక్రమం, ఆటల పోటీలలో పాఠశాల విద్యార్థినులు పాల్గొన్నారు. ప్రధానోపాధ్యాయినివందన సమర్పణం గావించారు. పిల్లలకు మిఠాయి పంచబడింది.

రాజకీయ పక్షాలకు వ్యక్తుల విరాళాలు

అమ్మకం పన్నునుండి మినహాయిస్తూ ఒక సీలింగ్‌తో శాసనబద్ధం చేయాలని శ్రీ పాటిల్

బొంబాయి, ఆగస్టు 17

వ్యక్తులు రాజకీయ పక్షాలకు విరాళాలు ఇచ్చేందుకు వీలుగా దేశంలో శాసనం చేయబడాలని కేంద్రాహార మంత్రి శ్రీ పాటిల్ భావించారు

13వ స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా నిన్న బొంబాయి పి. సి. సి. ప్రకటించిన సావెనీర్‌ను ఆవిష్కరిస్తూ శ్రీ పాటిల్ నిధులు లేనిదే ఏ పార్టీగాని పనిచేయజాలదు కనుక రాజకీయ పార్టీలు విరాళాలు పోగుచేసుకోవాడనడం సబబుకాదన్నారు.

శ్రీ పాటిల్ అఖిల భారత కాంగ్రెసు కోశాధికారి కూడా.

అమెరికాలో వ్యక్తులు రాజకీయ పక్షాలకు 5 వేల డాలర్ల వరకూ విరాళాలివ్వవచ్చు. అలాగే మన దేశంలోకూడా విరాళాలకు ఒక పరిమితి విధించవచ్చు. ఈ విరాళాలను ఆదాయపు పన్నునుండి మినహాయించవచ్చునని శ్రీ పాటిల్ సూచించారు.

గత జనరల్ ఎన్నికల్లో కాంగ్రెసు 5 కోట్లు ఖర్చుపెట్టాల్సి వచ్చిందనీ యీ సారి ఎన్నికలకు కూడా అంతధనం అవసరం కాగలదనీ ఆయన అన్నారు. ఇందుకు సభ్యత్వరుసుములుకాక విరాళాలు వసూలు చేయడం తప్పనిసరి అవుతుందని శ్రీపాటిల్ భావించారు. అనేక ప్రతిపక్షాలు కాంగ్రెసు విరాళాలు పోగుచేస్తున్నందుకు విమర్శిస్తాయిగాని, యీ విషయంలో కాంగ్రెసుకు రహస్య వ్యవహారాలేమీలేవనీ అకౌంట్లు నిర్దుష్టంగా ఉంచబడినాయనీకూడా శ్రీ పాటిల్ అన్నారు.

కాంగ్రెసు సభ్యత్వ రుసుము నాల్గణాలనుండి పెంచాలని తన అభిప్రాయంగా శ్రీ పాటిల్ చెప్పడించారు. ఈవిషయం చాలా సార్లు ఎ. ఐ. సి. సి పరిశీలనకు వచ్చినప్పటికీ యింకా ఏమీ తీర్చబడలేదనీ చాలా మంది రుసుము పెంచిపుచ్చు సుముఖులే ననిగూడా శ్రీ పాటిల్ అన్నారు.

మంత్రులు పొదుపు చేయాలని గవర్నర్ సలహా

హైదరాబాద్, ఆగస్టు 16

మంత్రులు బహిరంగ ఉత్సవాలలో ఖర్చులు తగ్గించుకొని పొదుపును అమలు జరపాలనే గవర్నర్ శ్రీ భీంసేన్ సచార్ సూచనను ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గం ఆమోదించినది.

మంత్రివర్గం నేటి ఉదయం సమావేశమయినప్పుడు ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య గవర్నర్ సలహాను తెలియజేశారు.

మంత్రులు తమ ప్రయివేట్ ఖర్చులను తగ్గించుకొని ఆ విధంగా మిగిలిన డబ్బును చిన్న మొత్తాల పొదుపులో పెట్టాలని కూడ గవర్నర్ కోరినట్లు ముఖ్యమంత్రి తన సహచరులకు తెలిపారు.

మతం మార్చిన వారికి విద్యా రాయతీలు

హైదరాబాద్, ఆగస్టు 17

విద్య,సాంఘికసంక్షేమశాఖలచేమంజూరు చేయబడిన విద్యాసౌకర్యాలను కల్పించిన్నవులుగా మతంమార్చిన నిమ్నజాతులవారికందరికీ, రాయతీలను మంజూరుచేసే అధికారి, వీటిని పొందగల వ్యక్తి ఏదో ఒక నిమ్నజాతి నుంచి కల్పించిన్నవుడుగా మతంమారిన వాడేనని నిర్ధారణకు రాగలిగి ఉండాలన్న షరతును లోబడి, వర్తింపజేస్తూ లోగడ ఉత్తర్వులు చేయడమయినది. మద్రాసు విద్యా నిబంధనావళి 93(బి) నిబంధనను సరించి, క్రయిస్తవులుగా గానీ లేదా మరేదయినా మతస్థులుగా గాని మతం మార్చినవారు ఆదాయపు సర్టిఫికెట్ జారీచేయు అధికారంగల అధికారి వద్ద నుంచి మతం మార్చినికి సంబంధించిన సర్టిఫికెటు పొంది దానిని దాఖలు చేయవలసి ఉంటుంది. అయితే ఇటువంటి సర్టిఫికెటును దాఖలుచేయ నవసరం లేదని ఇప్పుడు ప్రభుత్వం నిశ్చయించింది.

రాయలసీమలో క్షామ పరిస్థితి

15 రోజులలో కూడా వర్షాలు పడకపోతే 1952ను మించిన కరువు ఏర్పడుతుందని మాజీమంత్రి శ్రీ పి. తిమ్మారెడ్డి వివరణ

హైదరాబాదు, ఆగస్టు 17

మాజీమంత్రి శ్రీ పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి నేడిక్కడ విలేఖరులతో ముచ్చటిస్తూ రాయలసీమ జిల్లాలకు తీవ్రకాటక పరిస్థితులు ఏర్పడినవనీ, వచ్చే 15 రోజులలో కూడ వర్షాలులేకపోతే 1952 కంటే తీవ్రమయిన కరువు ఏర్పడ గలదన్నారు

జూలై మధ్యలోనే విత్తనాలు చల్లడం పూర్తికావలసి ఉన్నా చాలచోట్ల యింతవరకు ఆ పని జరగలేదు. ఆపని జరిగినచోట నారు ఎండి పోతున్నది.

గత సంవత్సరం కరువు పరిస్థితులు తలెత్తిన ప్రాంతాలలో యీసారి కూడ కరువుఏర్పడింది. రాయలసీమలో చాలాచోట్ల జావులజ్వాలా నేవ్యం సామాన్యం. యీ సంవత్సరం అది పూర్తిగా విరమించుకోబడింది పశుగ్రాసం కొరతకూడ ప్రజల్ని ఎదుర్కొంటున్న మరొకసమస్య అన్నారు.

.....

ఎం. ఎస్సీ. (వ్యవ) పరీక్షా ఫలితం

హైదరాబాద్, ఆగస్టు 17

ఎం. ఎస్సీ (వ్యవసాయం) పరీక్షలో ఫలితం విలిపి చేయబడిన 51 సంబంధ్ విద్యార్థి కృతార్థుడయినట్లు ఉస్మానియా విశ్వవిద్యాలయం పరీక్షాధికారి ప్రకటిస్తున్నారు.

లావోస్ నూతన మంత్రి మండలి

ఒక వామపక్షీయునికి స్థానం

వియంటేన్, ఆగస్టు 17

లావోస్ నూతనప్రధాని ప్రిన్స్ సువన్నాఫూమా ఎనిమిది మంది సభ్యులతో తన మంత్రి మండలిని ప్రకటించారు లావోస్‌లో విదేశీ శోకనిర్మూలన, తటస్థ విధానమును అనుసరించుట ఈతని ప్రభుత్వ ధ్యేయము.

ఈతని మంత్రిమండలిలో ఒకే ఒక వామపక్షీయుడున్నాడు ఆతను తటస్థ పార్టీ నాయకుడు కిన్‌పిమ్ ఫోల్సెనా.

మూడవ ప్రణాళికలో నౌకా పరిశ్రమ

న్యూఢిల్లీ, ఆగస్టు 17

మూడవప్రణాళికలో నౌకా పరిశ్రమ నిర్మాణము రు. 6రి కోట్లు కేటాయింపబడగలదని కేంద్రరవాణా రహస్యాలేషణల మంత్రి రాజబహద్దూర్ నేడు లోకసభలో ఎ. కె. గోపాలన్‌కు తెలిపారు.

రావోయి చిన్నోడ...
రావోయి సిగ్గేల

రూ 10 లు ఏ బ్యాంకులో ఆదా చేదామా అని భయమెందుకు? విస్మయమెందుకు నీకు. నమ్ము ఐ.ఒ.బి. లో నీవే గౌరవమైన ఖాతాదారుడవు. స్నేహభావంతో సహకార సేవ చేయుటయే మా ధర్మము. నీ మొత్తమెంత కొంచెమైనా సరి మాకది చిన్నదికాదు.

ది ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంక్ లిమిటెడ్
సెంట్రల్ ఆఫీస్, మద్రాసు

యమ్. సిలి. ముత్తయ్య, చైర్‌మెన్ — సి. ఏ. దొరైకన్ను, జనరల్ మేనేజర్

సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్.,

టెండరు నోటీసు

దిగువ సుచాహరించిన పనులకు పి. డబ్ల్యు. డి. కంట్రాక్టర్లు మరియు ప్రఖ్యాత కంపెనీలలో రిజిష్టరైన కంట్రాక్టర్ల నుండి సీల్డు టెండర్లు కోరబడుచున్నవి.-

క్రమ సంఖ్య	పని పేరు	అంచనా ఖరీదు	డిపాజిట్ పైకం (పనియొక్క అంచనా ఖరీదులో 1 శాతం)	టెండర్ ఫారము ఖరీదు	పూర్తి చేయవలసిన గడువు
		రు.	రు.	రు.	
1.	కాస్ట్ డ్రయినేజి పనులతో మండమారి (తాండూరు కాలరీలు) వద్ద లేయింగ్ కాలనీ రోడ్లు.	2,67,500/-	2,675/-	5/-	టెండర్ అంగీకరించిన తేదీ నుండి 12 నెలలు

1. టెండర్లు 12-9-1960 సా॥ 5-00 గం॥ అందునట్లు పంపవలెను.
2. టెండర్లు 15-9-1960 సా॥ 4-00 గం॥ తెరువబడును.
3. క్వాంటిటీలు, స్పెసిఫికేషనుల షెడ్యూలుతో టెండరుఫారములు పేమాస్టర్, సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్, కొత్తగూడెం కాలరీస్ P. O లేక ఏజంట్, సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్, బెల్లంపల్లి P. O. లేక సెక్రెటరీస్, సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్, మెహర్ మంజిల్, ఖైరతాబాద్ P. O. హైద్రాబాద్-4 (ఆం. ప్ర) వారి కార్యాలయముల నుండి పనిరోజులలో ఆఫీసువేళలు సా॥ 2-00 నుండి 5-00 గం॥ మధ్యన పైన పేర్కొనబడిన పనికి యెదురుగా చూపబడిన డబ్బు చెల్లించి పొందవచ్చును.
4. కోరబడిన డిపాజిట్ పైకమును పేమాస్టర్, సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్, కొత్తగూడెం కాలరీస్ P. O. లేక ఏజంట్, సింగరేణి కాలరీస్, కంపెనీ లిమిటెడ్, బెల్లంపల్లి P. O. కార్యాలయములలో నగదు లేక గవర్నమెంటు సెక్యూరిటీలలో చెల్లించవచ్చును.
5. గెలుపొందిన టెండరుదారు అగ్రిమెంటు బాండుమీద సంతకము పెట్టు సమయమున అంచనా ఖరీదులో 1% అదనపు డిపాజిట్ పైకము చెల్లించవలెను.
6. ఎమ్ డి. ఎస్. ఎస్. ప్రకారము పని నిర్వహించవలెను
7. ఏ కారణములు చూపక ఏ టెండరైన పూర్తిగాగాని లేక కొంత భాగముగాని లేక ఏ టెండరైన లేక అన్ని టెండర్లను నిరాకరించుటకు దిగువ సంతకము చేసినవారు హక్కు గలిగియున్నారు.

జనరల్ మేనేజర్,
ది సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్.,
కొత్తగూడెం కాలరీస్ P. O. (ఆంధ్రప్రదేశ్)

4 వ సంయుక్త వారము
రాజకళా వారి సాంఘిక చిత్రము

ఎక్ కే బాద్ ఎక్

తా: దేవానంద్, సూచరిత శారద, తనల, ప్రభుదయాల్, ఎస్ కె పిళ్లై, రాధాకృష్ణన్, పీరాలాల్.

షకీలాబాను ఘూపాలి, రెండు రీల్స్ ఖవాలి కార్యక్రమం మిన్మల ఉత్కృష్టము. జేయుము. ఇండియాలో పేరెన్నికగన్న ఖవాలి తార.

అశోక్ — హైదరాబాదు
మనోహర్ — సికిందరాబాదు

ఆటలు: 6-30, 9-30.
హెచ్చు తరగతులకు అడ్వాన్సు బుకింగ్.
మరియు రహిమాహల్ - రాయచూర్.
(Trupix) —ప్రకాశ్ పిక్చర్స్ విడుదల.

హైదరాబాద్-ఎ

405.4 మీ (740 కిలోసై)

శుక్రవారం, ఆగస్టు 19

ఉ॥ 6-30 సుప్రభాత్, కార్యక్రమ వివరణ6-40 భక్తిరంజని:హిందీభజన్, 7-00 తె-వా, 7-15 టి సులోచన: వీణ, 7-40 గాంధీకథ, 8-00 ఆం-వా. 8-15 హిం-వా, 8-30 హిందూస్థానీ సంగీత శిక్షణ, 8-45 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము (విజయవాడ నుండి 8తే). 1-00 స్త్రీల కార్యక్రమము (హిందీ). 1-30 తనర్దుక్ హుసేన్: ఖయాల్. 1-50 తె-వా, 2-00 తనర్దుక్ హుసేన్. ఖయాల్, 2-10ఉ-వా, 2-20 మాధ్యమిక పాఠశాలలకు (ఉర్దూ), 2 50 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి

3 45 మాధ్యమిక పాఠశాలలకు (విజయవాడనుండిరిలే), 4-15ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానికప్రకటనలు, 6-05 ప్రాంతీయవార్తలు. 6-15 "ము పాయిరా" మద్రాసులో జరిగిన సప్తమ వార్షిక ఉర్దూ కవి సమ్మేళనమును గూర్చిన కొన్ని ఘట్టములు, 7-00 తె-వా, 7-15 గాంధీకథ, 7-30 కర్ణాటక సంగీత కచేరి, 9-00 ఆం-వా, 9-15 ఉ-వా, 9-30 జి. శంకరకురుప్ కవితకు తెలుగు అనువాదం, 9-45 తనర్దుక్ హుసేన్: ఖయాల్, 10-00 శ్రీధర్ పర్వేకర్: వయొలిన్, 10-30 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి

మెసర్స్ కల్వ సూర్యనారాయణ సుగంధ్ అండ్ కమీషన్ ఏజంట్
ఉస్మాన్‌గంజ్-హైద్రాబాదు
ఫోన్ నెం. 4412

హైదరాబాద్, ఆగస్టు 17

(వల్లా ఒక్కంటికి 120 తేర్లు)

నానకరాంలు	68-0-0 72-0-0
గర్కలు	60-0-0 62-0-0
పాలకుర్కులు	65-0-0 68-0-0
24 నంబర్లు	75-0-0 77-0-0
బంగారుతీగెలు	72-0-0 75-12-0
గుజ్జులు	68-8-0 71-8-0
గొట్టెలియ్యం	58-0-0 61-0-0
కుసుమలియ్యం	66-0-0 67-0-0
దొడ్డు బియ్యం	61-0-0 64-0-0
నెంబర్లు గో॥	64-0-0 66-0-0
సాంబర్లు పా॥	
కొత్త సాంబర్లు	79-0-0 81-0-0
మూకలు	42-0-0 51-0-0
వరంగల్ సాం. పా॥	
బన్సీగోధుమలు	72-0-0 77-0-0
కుస్మలు	64-0-0 67-0-0
కందులుపెద్దవి కొ॥	52-0-0 54 0-0
కందులుచిన్నవి కొ॥	47-0-0 49-8-0
మినుములు	51 0-0 55-8-0
సెనగలు	48-0-0 50-0-0
బెల్లం	60-0-0 65-0-0
పసిరిపప్పు కొ॥	49-0-0 51-8-0
తెల్లజొన్నలు	48-0-0 51-0-0
పచ్చజొన్నలు	45-0-0 48-12-0
మరఫాయలు	213-0-0 252-0-0
పసుపు	115-0-0 134-0-0
ఉల్లిగడ్డ కొ॥	11 0-0 13-14-0
చింతపండు కొ॥	78-0-0 118-0-0
నల్లవులువలు	40 8 0 41-0-0
తెల్లవుప్పులు	145-0-0 180-0-0
సద్దలు	
పెద్ద కందిపప్పు	75-0-0 78-0-0
చిన్న కందిపప్పు	66-0-0 71 0-0
పెసరపప్పు	55-0-0 59-0-0
పెసరపప్పు	71-0-0 75-0-0
మినుపపప్పు	74-0-0 76-0-0
ఆముదాలు	70-0-0 71-0-0
లంకపిండి	48-8-0 5 -0-0
ఇలాతికాయ చి॥	83-0-0 83-4-0
యెర్రనువ్వులు	140-0-0 145-0-0

గబ్బెర్లు

(12 తేర్ల మణుగు)

అల్లం	11-0-0 12-0-0
యెల్లిగడ్డ	4-8-0 6-0-0
పల్కునూనె	22-0-0 22-2-0
ఆలుగడ్డ	4-12-0 5-0-0

(16 తేర్ల మణుగు)

ధనియాలు	19-0-0 20-0-0

ఈప్రకారము యీరోజు అయిన ధరలు వ్రాయించాము. గిట్టినవరుకులు పంపవచ్చును. తెప్పించుకోవచ్చును.

వెండి బంగారు ధరలు
సముచాల రాఘులు గారి
చంద్రయ్య దుకాణం
సిద్దంబర్ బజార్, ఫోన్ నెం. 4890

హైద్రాబాద్, ఆగస్టు 17

బంగారం	182 8-0
అశోక్ చిఫ్	182-12-0
సవరన్	87-0-0
వెండి 100 తు॥	223-8-0
చిల్లర తు॥ 1 కి	2-4-0



రాష్ట్రీ టూరిస్టు అభివృద్ధి సంఘ సమావేశం 16వ తేదీన జరిగింది. సమావేశానికి శ్రీ వి. రంగారెడ్డి ప్రసంగించినప్పటి దృశ్యం.

తిరుపతి దేవాలయంలో హైందవేతరుల ప్రవేశం

రాష్ట్ర యాత్రాభివృద్ధి సంఘ సమావేశంలో పరిశీలన: కొన్ని నిర్ణయాలు

హైద్రాబాద్, ఆగస్టు 17

రాష్ట్రీ టూరిస్టు అభివృద్ధి సంఘం నేడిక్కడ సమావేశమై తిరుమలై తిరుపతి దేవాలయాలలో విదేశీయులు, హైందవేతరులను ప్రవేశింప నివ్వాలనే ప్రతిపాదనను పరిశీలించినది. ప్రస్తుతము హిందువులు కానివారికి దేవాలయములో ప్రవేశములేదు.

సంఘ సభ్యుడైన అడవుల రక్షణాధికారి శ్రీ కరియప్ప యీ సూచన కొందరు హిందువులకు సమ్మతముగా ఉండదు గనుక యీ ప్రతిపాదన సరియైనది కాదన్నారు.

కాని యీ అంశముపై దేవాలయ అధికార్లు, యితరులతో చర్చించాలని దేవాదాయశాఖ కమీషనర్‌ను కోరడానికి సమావేశము నిర్ణయించినది.

నాగార్జునసాగర్ విదేశీయులతో సహా చాలమంది ప్రేక్షకుల్ని ఆకర్షిస్తున్నందున హైద్రాబాద్ నుండి వారానికి రెండుసార్లు అక్కడికి విమానసర్వీసును ఏర్పాటుచేయాలని కేంద్ర పర్యాటక శాఖను, పౌరవిమానశాఖను కోరడానికి సంఘము నిర్ణయించినది. నాగార్జునసాగర్ వద్ద రూ. 7లక్షలతో విమానాశ్రయంనిర్మించబడింది.

ప్రస్తుతం హైద్రాబాద్‌నగరాన్ని గురించిగానిగతభారతచరిత్రనుగురించి గాని తగినంతసమాచారం తెలియని వారు గైడ్లుగా వ్యవహరిస్తున్నదృష్ట్యా గైడ్లకు శిక్షణకోర్సును నిర్వహించాలని రాష్ట్ర టూరిస్టుశాఖ నిర్ణయించినట్లు సంఘానికి తెలపబడింది. రాష్ట్రంలో యి.ట్టికోర్సును ప్రారంభించడం యిదే ప్రథమం,నగరంలోనూ, యితర క్షేత్రాలలోనూ ఉన్న గైడ్లకుశిక్షణయిస్తారు.

నగరమధ్యలో గలహుస్సేన్ సాగర్‌లో విహారకాలక్షేపానికి తగు ఏర్పాట్లుచేయాలని సంఘము హైద్రాబాద్ మునిసిపల్ కార్పొరేషన్‌ను కోరింది కోరినటూరిస్టులకు బోట్లు అద్దెకివ్వాలనికూడాకోరబడింది

నగరములో టూరిస్టు కోటీలను ప్రవేశపెట్టాలని రోడ్డురవాణాశాఖ కోరబడింది.

ప్లానింగ్ మంత్రి శ్రీపిడతల రంగారెడ్డి సమావేశానికి అధ్యక్షత వహిస్తూ యాత్రలవలన సంకుచిత తత్వాలు పోతాయనీ మనజాతీయ జీవనంలో ఎదురయ్యే ప్రాంతీయ, మత తత్వాల నివారణకు అది అవసరమనీఅన్నారు. దేశములో భావైక్యతనుకూడ యాత్రలు సాధించ గలవన్నారు. యాత్రికులకు సౌకర్యాల్ని అధికము చేయాలన్నారు.

సమాచారశాఖ డైరెక్టరు శ్రీ నరేంద్రలాల్‌ధర్ యాత్రాభిరుచిని పెంపొందించడానికి యింత వరకూ గైకొన్న చర్యల్ని వివరించారు టూరిజంశాఖ సమాచారశాఖలో పని చేస్తున్నది.

ఈ సమావేశానికి 17గురు సభ్యులు హాజరైనారు. నాగార్జునసాగర్ చీఫ్ ఇంజనీర్ శ్రీజాఫర్ అలీతోసహా కొందరు ప్రత్యేకాహ్వానితులుగా వచ్చారు

హైదరాబాదు-బి

49.[illegible] మీ (612[illegible] కిలోసై)

ఉ॥ 6-30 హైద్రాబాద్ ఎ వలె, 8-45 ప్రసారసమాప్తి.

30 88 మీ (9720 కిలోసై)

మ॥ 12-30 హైద్రాబాద్ ఎ వలె, 1 [illegible] టి. సులోచన: వీణ 1-30 హైద్రాబాదు ఎ వలె, 2-10 కర్ణాటక సంగీతగోష్ఠి, 2-50 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

3-45 హైద్రాబాద్ ఎ వలె, 4-15 ప్రసార సమాప్తి.

60.12 మీ (4990 కిలోసై)

సా॥ 6-00 హైద్రాబాద్ ఎ వలె 6-15 గ్రామస్థుల కార్యక్రమము. నీలాటిరేవు, గ్రామాలలో స్త్రీ సంక్షేమము, కృష్ణకుమారి, ఎస్. రామారావు గారలతో పరిచయము, జానపద గేయశిక్షణ, రంగుల రాట్నము, పిల్లల కార్యక్రమము, ప్రకటనలు, ధరలు,వాతావరణము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము విశేషా లేమిటి? చేయంగల విన్నపాలు. 7-30 హైద్రాబాద్ ఎ వలె, 9-00 ఆం-వా, 9-15 విజయవాడ వలె, 9-30 హైదరాబాద్ ఎ వలె, 10-30 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 శుభోదయం, ప్రసార విశేషాలు, దేశభక్తి గేయము, 6-40 భక్తిరంజని హైదరాబాదునుండిరిలే, 7-00 తె-వా, 7-15 హైద్రాబాద్ వలె, 7-40 గాంధీకథ గాంధీకి జీవిత గాథలు, భజన్, 8-00 ఆం-వా, 8-15 హిం-వా 8-30 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము సామర్లకోట ఇండస్ట్రియల్ ఎస్టేట్ రేడియో నివేదిక విశేషాలు, ఫిల్మ్ రికార్డులు, 1.00 సి కె. సరోజ. 1-30 ఎన్. కె: వీణువు, 1-50 తె-వా, 2-00 ప్రసార సమాప్తి.

3-30 శ్రోతలు కోరిన పాటలు, 3-45 మాధ్యమిక పాఠశాలలకు, 4-15 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15గ్రామస్థుల కార్యక్రమం, 7-30 మదరాసు వలె, 9-00 ఆం-వా, 9-15 అభిరాముడు నాటిక రచన: ఎమ్ బలరామమూర్తి శర్మ, 9-30 హైదరాబాద్ ఎ వలె, 9-45 సి కె. సరోజ, 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

కాంగ్రెస్‌లో ఐక్యతా సాధనకుకృషి

ముఖ్యమంత్రిఉపముఖ్యమంత్రుల రాజీయత్నాలు

హైద్రాబాద్, ఆగస్టు 17

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ ఎన్నికల కమిటీ నిర్మాణం, శ్రీ ఎ సి సుబ్బారెడ్డి మంత్రివర్గ నుండి వైదొలగడం ఫలితంగా కాంగ్రెస్‌లోని విభిన్న వర్గాలమధ్య తలెత్తిన విభేదాల్ని సమన్వయపరిచి రాజీని, ఐక్యతను చేకూర్చడానికి ఒకప్రక్కన ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య. మరోవైపున ఉపముఖ్యమంత్రి శ్రీ కె. వి. రంగారెడ్డి కృషిప్రారంభించారు.

కాంగ్రెస్‌లోని ఏ వర్గంతో మాతమకు సంబంధంలేదనీ, విభిన్నవర్గాల మధ్య తాము పరస్పర అవగాహనను సాధించడానికి కృషి చేస్తున్నామనీ ఉభయనాయకులూ ప్రకటించడం పాఠకులకువిదితమే.

శ్రీ రంగారెడ్డి తెలంగాణ కాంగ్రెస్‌వాదుల్ని కలసి యీవిభేదాల వలన కాంగ్రెస్‌సంస్థకేగాక ప్రజలకూ మొత్తంరాష్ట్రానికే తీరని హాని కల్గుతుందని చెప్పినట్లుతెలుస్తున్నది.

కాంగ్రెసువాదులు శ్రీ రంగారెడ్డి సలహాను పాటించి రాజీకిసుముఖంగా మారుతున్నారని చెప్పబడుతున్నది. అదేవిధంగా శ్రీ సంజీవయ్య నేడు కాంగ్రెసువాదుల్ని ఎదుర్కొంటున్న అన్ని సమస్యలపైఏకీభావాన్ని సాధించడానికి కృషిచేస్తున్నారు

ఆగస్టు22న అధిష్టానవర్గం సమక్షంలో మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ కామరాజ్‌నాడార్ వచ్చేముందే యీ చర్చలవలన చెప్పుకోదగ్గ ఫలితం కలుగుతుందని ఆశించబడుతున్నది.

(ఎ ఎన్.ఎస్.)

చిన్న మొత్తాల పొదుపు ఉద్యమం

హైద్రాబాద్, ఆగస్టు 17

విశాఖపట్టణం జిల్లా పరిషత్తు మరియు పంచాయత్ సమితి చైర్‌మెన్‌లు తమ నెలసరి వేతనాలు రు. 300 మరియు రు. 150 చిన్న మొత్తాల పొదుపులో వేయ నిర్ణయించుకున్నారు.

కర్నూలు జిల్లాలో కరువు సూచనలు

కర్నూలు, ఆగస్టు 17

కర్నూలుజిల్లా కాంగ్రెసు సభ్యుడు శ్రీ ఆర్. వి. శేషాద్రి జిల్లాలో కరువు ఏర్పడే సూచనలను గురించి ఇలా వ్రాస్తున్నారు;

"కర్నూలుజిల్లాలో ఈనెలలో వర్షాలు కురియకపోతే తప్పక కరువుఏర్పడే సూచనలు వున్నాయి విత్తనాలు వేశారు పరిరోజులలో వర్షాలు కురువకపోతే తప్పక ప్రజలు, రైతులు వలస పోవలసివస్తుంది ఇప్పుడే నిరుద్యోగంతో బాధపడే పేదప్రజలు, రైతులు చాల ఆందోళన చెందుతున్నారు. పత్తికొండ, డోన్, మార్కాపురం, శాలూకాలలోబొత్తిగా వర్షాలు లేవు. వరసములకోసం పల్లెలలో పూజలు చేస్తున్నారు. చాలామంది ఆందోళన చెందుతున్నారు. ఈ కరువు నివారణకు దేవుడే సహాయపడాలి".

కేంద్ర ఉద్యోగుల సమ్మె కారణాలు

విచారణకు ఉన్నతాధికార కమిషన్‌కై అభ్యర్థన

న్యూఢిల్లీ, ఆగస్టు 16

కేంద్ర ప్రభుత్వోద్యోగులలో ఏర్పడిన అసంతృప్తి కారణాల పరిశీలనకు సమ్మెను ప్రభుత్వంఎదుర్కొన్న విధానాన్ని విచారించుటకు ఒక ఉన్నతాధికార కమిషన్‌నువేయాలని కోరుటకు హింద్ మజ్దూర్ సభ కార్యవర్గం నిర్ణయించినది

ఈ కమిషన్ పబ్లిక్ విభాగంలో ప్రభుత్వం మరియు ఉద్యోగస్తులమధ్య సామరస్య సంబంధాల పరిపోషణకు తగు మార్గాల సూచించాలని గూడా కోరినది. ప్రభుత్వం ఈకమిషన్‌ను వేయనిలో అంతర్జాతీయ కార్మిక సంస్థకు హింద్ మజ్దూర్ సభ ఫిర్యాదు చేయగలదట.

పాలై బ్యాంకు

75 గురు కాంగ్రెసు ఎం.పి. ల మెమొరాండం

కొత్తఢిల్లీ, ఆగస్టు 16

పాలై సెంట్రల్ బ్యాంకు ఆస్థిఅప్పులను స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా స్వాధీనపరచుకొని దానిని నడుపాలని కోరుతూ పార్లమెంటులోని 75 గురు కాంగ్రెసు సభ్యులు ప్రధానమంత్రి నెహ్రూకు ఒక మెమొరాండాన్ని సమర్పించారు.

నిరాయుధీకరణ సంఘ సమావేశ ప్రారంభం

రష్యా హాజరుకూడా: అమెరికా ప్రతిపాదనను గూర్చి లాడ్జ్ వివరణ

ఐక్యరాజ్యసమితి, ఆగస్టు 17

మారణాయుధాలుగా ఉపయోగించే నిమిత్తం అణు వస్తువుల్ని ఉత్పత్తి చేయడం పూర్తిగా తగ్గించివేయాలని నిన్న అమెరికా రష్యాను కోరింది నిన్న ఐక్యరాజ్యసమితి నిరాయుధీకరణ సంఘసమావేశం ప్రారంభమైనప్పుడు రష్యాకూడా హాజరైంది.

నిన్న 82 రాజ్యాల సభ్యత్వంగల నిరాయుధీకరణ సంఘం సమావేశములో అమెరికా ప్రతినిధి హెన్రీ కాబట్ లాడ్జు యిప్పుడు అమెరికా ప్రతిపాదనకు రష్యా ఆమోదిస్తే అమెరికారష్యాలురెండూ యురేనియంను శాంతియుత ప్రయోజనాలకు కేటాయించడం సంభవమవుతుందన్నాడు. రష్యా యీపథకానికి కలిసిరాకపోతే రష్యాతోకలిసి అమెరికా క్రమంగా యురేనియం. ప్లుటోనియం మున్నగునవి తయారుచేసే ప్లాంట్లను ఒకటొకటిగా మూసివేయడం సంభవం కాగలదనికూడా లాడ్జు పేర్కొన్నాడు.

రష్యాప్రతినిధివాసిలీకుజనెట్సోవ్ ప్రసంగిస్తూ యీ నిరాధీకరణసంఘ సమావేశం ఒక "ఫార్సు" అన్నాడు. ఆఖరుక్షణం వరకు సంఘ సమావేశములో రష్యా పాల్గొనదనే అనుకున్నారు. కాని రష్యా తన పూర్ణనిర్ణయాన్ని మార్చుకొని సమావేశంలో పాల్గొన్నది.

యురేనియం-235 బాంబు పదార్థాన్ని 30 వేల కిలోగ్రాముల వరకు శాంతి ప్రయోజనాలకు అమెరికా కేటాయిస్తుందనీ అంతయురేనియంను రష్యాకూడా కేటాయించాలనీ లాడ్జు తన ప్రతిపాదనలో చెప్పాడు. ఇలా శాంతి ప్రయోజనాలకు కేటాయించ ప్రతిపాదిస్తున్న యురేనియంనుఅణ్వస్త్రాల తయారీకే వాడితేమాత్రం రెండో ప్రపంచయుద్ధంలో వాడబడిన అన్ని బాంబులకన్న వెయ్యి రెట్ల ప్రమాదంకలిగించే బాంబులు తయారు కాగలవట.

నిరాయుధీకరణ సమావేశం గత రాత్రి భారత కాలమానంప్రకారం 12-55 లకు ప్రారంభమైంది. మెక్సికో ప్రతినిధి డా॥ లూయిస్ పాడిలా నెర్వో అధ్యక్షత వహించాడు.

ప్రెస్, పుస్తకాల రిజిస్ట్రేషన్ సవరణ బిల్లు

లోక్‌సభలో ప్రతిపాదన

కొత్తఢిల్లీ, ఆగస్టు 16

ఎగువసభ ఆమోదించిన ప్రెస్ మరియు పుస్తకాల రిజిస్ట్రేషన్ (సవరణ) బిల్లును లోకసభ పరిశీలనకు కేంద్ర సమాచార ప్రాడుకాస్టింగు మంత్రి డాక్టర్ బి.వి. కేస్కార్ ప్రతిపాదించారు.

పాతచట్టంక్రింద వార్తాపత్రికలకు సంబంధించిన సమాచారాన్ని ప్రోగు చేయడం పెక్కు ఇబ్బందులతో కూడుకున్నదని గతఅనుభవంద్వారా ప్రెస్ రిజిస్ట్రార్ గ్రహించారని ఆలోపాల సరిదిద్దడానికే ఈసవరణబిల్లు ప్రతిపాదింప బడుచున్నదని డాక్టర్ కేస్కార్ వివరించారు. ఇది వర్కింగు జర్నలిస్టుల సర్వీసు నిబంధనలచట్టం సరిగా అమలు జరిగేందుకు దోహదకారి కాగలదన్నారు.

రాజకీయపార్టీలకు కంపెనీలు విరాళాలు ఇచ్చేపద్ధతి

స్వస్తిచెప్పడానికి జాయింట్ సెలక్ట్ కమిటీ నిరాకరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 17

కంపెనీల చట్టం సవరణకై నియోగించబడిన జాయింట్ సెలక్టు కమిటి, కొన్ని పరిస్థితులలో షేర్ల మార్పిడి, ఓటింగ్‌హక్కును పరిమితం చేసే అధికారాన్ని మూడు సంవత్సరాలవరకు కేంద్ర ప్రభుత్వం కలిగిఉండాలని తన రిపోర్టులో సూచించినది.

కంపెనీ అకౌంట్లు సరిగా లేకపోతే ప్రత్యేకంగా ఆడిట్ చేయించడానికి దొంగలెక్కలను వ్రాయించే కంపెనీల విషయమై జరిమానాను పెంచడానికి గూడా ఈ కమిటి సిఫారసు చేసినది. నేడు లోకసభకు దీని రిపోర్టుఅందించబడినది.

రాజకీయ పార్టీలకు కంపెనీలు విరాళాలు ఇచ్చే పద్ధతిని నిషేధించాలని ఈకమిటిలోని కొందరు ప్రతిపక్ష సభ్యులు చేసిన సూచన నిరాకరింపబడినది.

విజయవాడ విజ్ఞాన సమితి

విజయవాడ, ఆగస్టు 17

విజయవాడ విజ్ఞానసమితికి అధ్యక్షులుగా డా॥ బంధ్యాల దక్షిణామూర్తి ఎన్నుకోబడినారు. శ్రీ పైడిపాటి సుబ్బరామశాస్త్రిప్రధానకార్యదర్శిత్వాన్ని స్వీకరించారు.

ద్రోణాచలం పంచాయతి సమితి అధ్యక్షుని ఔదార్యం

కర్నూలు, ఆగస్టు 17

కర్నూలుజిల్లా ద్రోణాచలంపంచాయతీ సమితి అధ్యక్షులు శ్రీ కె. వెంకటశెట్టికి వచ్చే ప్రయాణపు ఖర్చులు, గౌరవ పారితోషికము రు. 100లు యింకా తన కారుకువచ్చే బత్తాను పంచాయతీ కార్యాలయానికే జమకట్టి గ్రామాభివృద్ధికే ఖర్చుచేయాలని శ్రీ వెంకటశెట్టి ప్రకటించారు.

(స్వ-వి)

టిబెట్ సమస్య

జనరల్ అసెంబ్లీలో చర్చకు తేవడానికి మలయానిర్ణయం

కౌలాలంపూర్, ఆగస్టు 17

వచ్చే సెప్టెంబరులో జరుగనున్న సంయుక్తరాజ్యసమితిసర్వసభ్య సమావేశంలో టిబెటు వివాదాన్ని చర్చకు తేవాలని మలయా ప్రభుత్వం సమితిలోని తన స్థిరప్రతినిధికి ఆదేశించినది.

8 వ సంయుక్త వారము
సుఖీభవ వారి:
భక్త
శబరి
(తెలుగు)
రహత్ - ముషీరాబాద్.
రీగల్ - హైద్రాబాద్.
ఆటలు: 6-00, 9-30 గం॥
హెచ్చుతరగతులకు అడ్వాన్సు బుకింగ్
సుందర్ పిక్చర్స్ నర్జ్యూట్ విడుదల.

6 వ సంయుక్త వారము.
భార్గవీ ఫిల్మ్స్
దేవాంతకుడు
(తెలుగు)

తా॥ ఎన్. టి. రామారావు, కృష్ణకుమారి, యస్. వి. రంగారావు.

దీపక్ - హైద్రాబాదు.
మినర్వా - సికింద్రాబాదు.
ఆటలు: 6-00 మరియు 9-30 గం॥
హెచ్చు తరగతులకు అడ్వాన్సు బుకింగ్.
మరియు
మార్కండేయ - వరంగల్.
అశోక్ - నిజామాబాదు.
(Nima) ఈస్టు ఇండియా రిలీజ్.

నేటి రాత్రి — నేటి రాత్రి
శ్రీకృష్ణసాయి ఫిల్మ్స్ వారి
వీరజగ్గడు
(తెలుగు)

మాటలు, పాటలు: ఆరుద్ర
సంగీతం: పామర్తి.
దర్శకత్వం: చంద్రకాంత్.
కమల్ — హైద్రాబాద్.
చిత్రా — సికింద్రాబాద్.
ఆటలు: 6-00 మరియు 9-30 గం॥
హెచ్చు తరగతులకు అడ్వాన్సు బుకింగ్.
మరియు లక్ష్మి - వరంగల్.
(Nima) —పూర్ణా విడుదల.

కావలెను

ప్రతివారిని ఆకర్షించు అనేక డిజైనులలో గల క్యాలెండర్లు అర్డర్లు సంపాదించుటకు ఏజంట్లు కావలెను. తృప్తికరమైన వ్యాపారము, మంచి కమీషన్ మరియు అనుకూలమైన నిబంధనలు గలవు. ఏజన్సీ వివరములకు వ్రాయండి:-

బాంబే క్యాలెండర్ కంపెనీ

పోస్టుబాక్స్ నెం. 644,

బొంబాయి-1.

4 వ సంయుక్త వారము

జీవన్ ఫిల్మ్స్ వారి

పతివ్రత

(తెలుగు)

తా॥ సావిత్రి, రాజసులోచన, జి. వరలక్ష్మి, ఎస్. వి రంగారావు, జెమినీ గణేశన్.

రాజేశ్వర్

సికింద్రాబాదు.

ఆటలు: 6-00, 9-30 గం॥

హెచ్చు తరగతులకు అడ్వాన్సు బుకింగ్

—జాగృతి పిక్చర్స్ రిలీజ్.

(Nima)

కాంగోలో ప్రత్యేక సైనిక పరిపాలన

లుముంబా ప్రకటన: బెల్జియం గూఢచారులకై ఐరోపీయుల సోదా

లియోపాల్డువిలి, ఆగస్టు 17

కాంగోఅంతటా ప్రత్యేక సైనికపాలనను గత రాత్రినుండీ ప్రవేశపెడుతూ కాంగోప్రధాని లుముంబా ప్రకటించాడు. ఈ సైనికపాలన ఆరునెలలు అమలులోఉంటుంది. కాంగో బంగారం ఇతర నిలువలను బెల్జియం స్వాధీనపరచుకొని ఉన్నదనీ అవి 15 దినాలలో తిరిగి తమకు స్వాధీనపరచబడకపోతే బెల్జియం ఆస్తులన్నీ తాము స్వాధీనపరచుకోవలసి వస్తుందనీ కూడా లుముంబా ప్రకటించాడు.

కాంగోలో ప్రత్యేక సైనికపాలన ఏర్పాటును, బెల్జియం ఆస్తుల స్వాధీనచర్యను కాంగోమంత్రివర్గం ఆమోదించిన పిమ్మట లుముంబా విలేకరులగోష్ఠిలో ఈవిషయాలు వెల్లడించాడు

బెల్జియం సేనలన్నీ పూర్తిగా వైదొలిగి పోయిన తరువాత కాంగో దురాక్రమణకు కారణభూతమైన ప్రస్తుత ప్రభుత్వం బెల్జియంలో మారిన తరువాత బెల్జియంతో దౌత్యసంబంధాలకు కాంగోసిద్ధపడగలదని కూడా లుముంబా అన్నాడు.

నిన్న కాంగో రాజధాని లియోపాల్డువిలిలో గల ఐరోపియ ప్రాంతంలో బెల్జియం గూఢచారుల్ని పట్టుకోడానికిగాను కాంగో పోలీసులు సైనికులు ఇల్లిల్లూ సోదా చేశారు. ఐరోపీయుల గుర్తింపుపత్రాల్ని వీరు తనఖీ చేయడంలో ఐక్యరాజ్యసమితి అధికారులను కూడా వదలలేదు.

విమానాశ్రయములో ఐక్యరాజ్య సమితి అధికారి దుస్తులలో ఒక బెల్జియము గూఢచారి కనుగొనబడుటతో లుముంబా ఈతనఖీ రేడియోద్వారా ఉత్తర్వుచేశాడు. ఈ తనఖీ కార్యక్రమాలలో సమితిసేనలు ఏమీ జోక్యం కల్పించుకోలేదు.

కాంగోలో సమితిసేనలు విరుద్ధ కార్యక్రమాన్ని అనుసరిస్తున్నాయనీ, అందువలన ఈ విషయం విచారించేందుకు భద్రతా సంఘము తక్షణమే సమావేశంకావాలనీ కాంగో ప్రభుత్వము గతరాత్రి కోరింది. ముగ్గురు సభ్యులుగల కాంగో ప్రతినిధివర్గము న్యూయార్క్‌కు బయలుదేరి వెళ్ళింది కూడా.

సమితి ఉన్నత కార్యదర్శి డాగ్ హామర్‌షెల్డు నేడు న్యూయార్కు చేరాడు. బహుశా రేపుభద్రతాసంఘం సమావేశం కావచ్చునని తెలుస్తున్నది. భద్రతాసంఘ తీర్మానాలలోని నిజమయిన అర్థాన్ని కాదని హామర్షెల్డు వేరే వ్యాఖ్యానం చేస్తున్నట్లు రష్యా ప్రతినిధి ఒక ప్రకటన చేశాడు.

పాంబే ప్రకటన

కాంగో సమస్యవలన నాలుగోసారి భద్రతాసంఘం సమావేశమవుతున్న సందర్భంగా కటాంగా అధ్యక్షుడు పాంబే ఒక ప్రకటనచేస్తూ కాంగో రిపబ్లిక్‌కు బదులు కాంగో కాన్ ఫెడరేషన్‌కు ఈనాటికీ కటాంగా సిద్ధమేనన్నాడు. తాను కటాంగా ప్రవేశించి అరాచకాన్ని ప్రేరేచడానికి భద్రతాసంఘం తీర్మానం ద్వారా వీలులేకపోయేసరికి లుముంబా ఎలా అడ్డుదార్లు తొక్కుతున్నదీ అర్థమవుతున్నదని కూడా పాంబే అన్నాడు.

ఉషఃకిరణాలు ఆవిష్కరణ

విజయవాడ, ఆగస్టు 17

శ్రీ యండమూరి సత్యనారాయణరావు (శ్రీవాత్సవ) రచించిన 19వ శతాబ్దపు సాహిత్య చరిత్రకు ఆయన ఇంట్లో ఆగస్టు 15వతేదీ ఉదయం జరిగిన ఒక చిన్నసమావేశంలో కవిరాజహంస శ్రీ బాలాంత్రపు వెంకట్రావు ఆవిష్కరణచేశారు. శ్రీ కేశవపంతుల నరసింహశాస్త్రి రచయిత కోరికపై ఈ పుస్తకానికి ఉషఃకిరణాలు అని పేరుపెట్టినట్లుగా చెప్పారు. తర్వాత శ్రీయుతులు రాచకొండ నరసింహమూర్తి, పైడిపాటిసుబ్బరామశాస్త్రి, శ్రీమతి తెన్నేటి హేమలత, ఎస్. సి. కృష్ణమాచార్యులు ప్రసంగించారు.

రచయిత కృతజ్ఞత తెల్పారు. వింజమూరి లక్ష్మి, శ్రీరంగం గోపాలరత్నం మంగళంపాడారు. అతిథులను చందన తాంబూలాదులతో సత్కరించారు. (స్వ. వి.)

శ్రీ ఆర్. కె. రామలింగారెడ్డి దంపతులకు సన్మానం

కర్నూలు, ఆగస్టు 17

"సర్వోదయ కార్యకర్తలు శ్రీ ఆర్. కె. రామలింగారెడ్డి వారి సతీమణి ఆర్. కె. అనంతలక్ష్మి యిద్దరు ఇజ్రాయిల్ దేశానికి వెళ్ళి సుఖంగా తిరిగి చాగలమర్రికివచ్చిన సందర్భంలో స్థానిక వర్తక ప్రముఖులు; పంచాయతీ బోర్డు; అంబరుచరఖా కేంద్రం; గాంధి స్మారకనిధిసంఘ; ఖాదీగ్రామోద్యోగీయ సంఘ యింకా తదితర సంఘాల ప్రతినిధులు స్వాగతం తెలిపారు.

వారి గౌరవార్థమై శంకరానందాశ్రమములో బహిరంగ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ప్రజలుచేసిన సన్మానానికి సమాధానం తెలుపుతూ; ఇజ్రాయిల్ దేశంలో కుటుంబ జీవితాన్ని; ఆర్థికాభివృద్ధిని; గ్రామదానాన్ని యింకా తదితర విషయాలను విపులముగా శ్రీ రామలింగారెడ్డి; శ్రీమతిఅనంతలక్ష్మితెల్పారు (స్వ. వి.)

రాష్ట్రవార్తలు

మహబూబ్‌నగరం

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ భవనాలు, ప్రజారోగ్యశాఖ ఛీఫ్ ఇంజనీరు 1960-61 సంవత్సరానికి మహబూబునగరం జిల్లాలో "గృహవసతి" పథకాలను సమర్పించారు. ఈ పథకాలకు రు. 15వేల 5 వందలు ఖర్చుచేయాలని తాత్కాలికంగా నిర్ణయించబడింది.

4 శాతం ఆంధ్రప్రదేశ్ ఋణం సందర్భంగా ఏర్పాటు చేయబడిన జిల్లా అధికార్ల సమావేశంలో కలక్టర్ శ్రీ డి శంకరగురుస్వామి ప్రసంగిస్తూ పరిమితి పూర్తయ్యేటట్లుఅధికార్లంతా శ్రద్ధవహించాలన్నారు. రెవిన్యూ అసిస్టెంటు శ్రీ నారాయణరావు ప్రతిజిల్లా అధికారికి నిర్ణయించబడిన పరిమితుల వివరాల్ని చదివారు.

ఆముదాల ఉత్పత్తిని హెచ్చించడానికి రసాయనిక ఎరువుల్ని వాడే పథకం ప్రారంభించబడింది. మహబూబునగరం, వరంగల్, నల్లగొండ జిల్లాలలో 40 ప్రదర్శనలు జరిగినవి 1960-61లో యీ పథకానికి రు. 15,000 ఖర్చవుతుంది.

కరీంనగరం

భారత వైద్య సమితి కరీంనగరం శాఖ మాసవారీ సమావేశం ఆగస్టు 12న జిల్లా హెడ్‌క్వార్టరు ఆసుపత్రిలో జరిగింది. జిల్లావైద్యాధికారి డా॥ అహ్మద్ హుసేన్ అధ్యక్షత వహించారు ఢిల్లీలోని కేంద్ర కార్యాలయానికి అధ్యక్షుడు, ముగ్గురు ఉపాధ్యక్షులు యీ సమావేశంలో ఎన్నుకోబడినారు. డా॥ మహ్మద్ అఫ్‌జల్ అహ్మద్ హుసేన్‌ల ప్రసంగాలనంతరం కార్యదర్శి వందనసమర్పణంతో సమావేశం ముగిసింది. కొత్తపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డా॥ గులాంఅఫ్‌జల్ విందుచేశారు

ఆదిలాబాదు

బోథ్ తాలూకాలోని హరిజన రైతుల్ని వారు సేద్యం చేస్తున్న భూములనుండి బేదఖలీ చేయవలదని కమ్యూనిస్టుపార్టీ (తాలూకా) కార్యదర్శి శ్రీ శంకరరావు, తాలూకా కిసాన్ సభ కార్యదర్శి శ్రీ గంగారెడ్డి కోరుతున్నారు. పూర్వ హైద్రాబాద్ ప్రభుత్వం 1954 ఉత్తర్వు ద్వారా ఆ భూముల్ని వారికిచ్చింది.

మున్సిపల్ కమీషనరుపై విశ్వాసరాహిత్య తీర్మానం

(మా విలేఖరి)

ఒంగోలు, ఆగస్టు 17

ఒంగోలులో మునిసిపల్ కమీషనరుపై పురపాలక సంఘ సభ్యులు విశ్వాసరాహిత్య తీర్మానాన్ని ప్రకటిస్తూ, తమ తీర్మానమునకు కారణములు వివరించారు.

మునిసిపల్ కమీషనర్ అనేకచర్యల విషయంలో ప్రజలు ఎన్నో బాధలకు గురిఅయినారనియు ముఖ్యముగా ఒంగోలు పట్టణ ప్రజలకు నీటి సరఫరా సందర్భంలోనూ, పన్నుల వసూళ్ల విషయములోనూ, ఆక్రమణలవిషయమునందునూ వీరి ప్రవర్తన అసంతృప్తికరముగనూ, బాధాకరముగనూ యున్నదని నమోదు చేయబడెను. వీరిని తక్షణమే ఇక్కడినుండి బదిలీ చేసి, వీరిచర్యలగురించి బహిరంగవిచారణ జరుపవలసినదిగా కౌన్సిలు వారు ప్రభుత్వమువారిని కోరుచున్నారు. ఈ విశ్వాసరాహిత్య తీర్మానమును, యిందులకు సంబంధించిన అధికారులకు తంతిద్వారా తెలుపవలసినదిగా కమీషనర్‌ను కోరిరి.

శ్రీ వరదానారాయణరావు (ఛైయిర్మన్) అధ్యక్షతను జరిగిన అత్యవసర సమావేశములో పై తీర్మానమును శ్రీ నవులూరి శేషగిరిరావు ప్రతిపాదించగా, శ్రీ కాట్రగడ్డ లక్ష్మయ్య బలపరచిరి.

ఈ సందర్భమున 16 మంది సంతకములు చేసిన ఒక రిక్విజిషను నోటీసును, చర్చించగలందులకు పురపాలక అధ్యక్షులకు అందజేయబడెను.

శ్రీ శేషగిరిరావు ప్రతిపాదించిన పైతీర్మానమునకు శ్రీ కె. బ్రహ్మానందరావు అభ్యంతరము తెలుపుచూ, యీ సమావేశమునకు 3 రోజులు నోటీసు వుండవలయుననియూ, అందువలన యీ సమావేశము చెల్లదనిరి. ఛైయిర్మన్ యీ విషయము త్రోసిపుచ్చుచూ, చట్టరీత్యా ఇదినక్రమమే ననిరి.

శ్రీ శృంగారపు సీతారామయ్య నాయుడు వ్యతిరేకించుచూ యీవిషయము ఓటుకు పెట్టవలసినదిగా కోరిరి. 32-10 ఓట్లతో తీర్మానము రద్దు అగునట్లు ప్రకటింపబడెను.

అమ్మకమునకు

అల్సేషియన్ కుక్కపిల్లలు వలయువారు 269 మలక్‌పేట, హైదరాబాద్ చిరునామాకు రాగలరు.

దేశ స్వాతంత్ర్య పరిరక్షణమే ప్రతివారి కర్తవ్యం

లాల్ ఖిల్లాపై పతాకం ఎగురవేస్తూ ప్రధాని శ్రీ నెహ్రూ హెచ్చరిక

న్యూఢిల్లీ, ఆగస్టు 16

సమైక్యంగా నిలిచి, విచ్ఛిన్నశక్తులను ఎదుర్కొంటూ దేశ స్వాతంత్ర్యాన్ని పరిరక్షించడమే యీ నాడు ప్రతి పౌరుని కర్తవ్యమని భారత స్వాతంత్ర్య దినోత్సవ సందేశమిస్తూ ప్రధాని శ్రీ నెహ్రూ లాల్ ఖిల్లావద్ద జరిగిన జండావందనోత్సవ సభలో ఉద్బోధించారు.

ప్రధాని శ్రీ నెహ్రూ తన ప్రసంగాన్ని చాల ఉద్రిక్తతతంతో సాగించారు. ఎవరయినా సరే తన రాష్ట్రం తన భాష, తన కులం అనుకుంటూ వాటినే దేశంకన్న మిన్నగా భావించేట్లయితే మాత్రం అవ్యక్తి దేశస్వాతంత్ర్యపు పునాదుల్ని బలహీనపరచిన వారవుతారనీ తద్వారా దేశానికి ఉపద్రవం తెచ్చిపెట్టిన వాడవుతాడనీ ప్రధాని శ్రీ నెహ్రూ హెచ్చరించారు.

ఆయన గోవా సమస్యనుకూడా ప్రస్తావించారు. గోవా విముక్తిని గూర్చి భారతీయులెల్లప్పుడు ఆలోచించగలరనీ ఆలోచిస్తూనే ఉన్నారనీ కాని సుదృఢ దృక్పథము, శాంతియుతంగా సమస్యా పరిష్కార దృష్టి ఉన్నందుననే తప్ప బలహీనతవల్ల మాత్రము భారతీయులు ఊరుకున్నారనుకోరాదనీ ప్రధాని అన్నాడు. గోవాను అణచి ఉంచుతున్నవారు, ఇతరప్రపంచ రాజ్యాలూకూడా గమనించవలసిన అంశం ఉంది. గోవా విముక్తమై తీరుతుంది-అని నెహ్రూ ప్రకటించగా హర్షధ్వనులు మిన్నంటాయి.

దేశములో కల్లోలాన్ని విభేదాల్ని ప్రస్తావించి నెహ్రూ భారతదేశము అస్సాంకన్న పశ్చిమ బెంగాల్ కన్నకూడా పెద్దదని మాత్రము గ్రహించుకోవాలన్నారు.

సరిహద్దులలో ఎలాంటి సమస్య ఏర్పడినా ధైర్యంతో ఎదుర్కోవడానికి మనమీనాడు దీక్ష బూనాలని నెహ్రూ అన్నారు.

మనకు ఇంకొకరి సరిహద్దుల్ని ఆక్రమించుకొనే తత్వంలేదు, అలాగే మరొకరుమనసరిహద్దుల్ని ఆక్రమించుకుంటే ఊరుకోజాలమునని శ్రీ నెహ్రూ ప్రకటించగా తిరిగి హర్షధ్వనులు చెలరేగాయి. ఈనాడుమనం బ్రతుకుతున్న ప్రపంచం ప్రమాదభూయిష్టమైంది. ఏమాత్రం జాగ్రత్తగాఉన్నప్పటికీ ఉపద్రవం వెన్నంటుతుందని జ్ఞాపకముంచుకోవాలని శ్రీ నెహ్రూ హెచ్చరించారు.

నేడిక్కడ సమావేశమైనవారంతా తమాషాకోసం జల్సాకోసం సమావేశంకాలేదని పాత శపథాల్ని పునర్నవం చేస్తూ భవిష్యత్తును దర్శించడానికి సమావేశమయ్యామని గమనించాలనీ కూడా నెహ్రూ అన్నారు మనలక్ష్యం సామ్యవాదరీతి వ్యవస్థానిర్మాణమనీ అది ఒక మ్యాజిక్ వలె కనుమూసితెరిచేలోగామాత్రం సంప్రాప్తంకాదనీ ఎంతో శ్రమించాలనీ ప్రధాని కోరారు. ఆసేతు శీతాచలం భారతదేశం స్వాతంత్రాన్ని సాధించిన చరిత్ర స్వర్ణాక్షరాలతో లిఖించబడగలదన్నారు.

స్వాతంత్ర్య దినోత్సవాలు జరుపరాదనినిర్ణయించుకొన్న వారినిగురించి ప్రస్తావించి శ్రీ నెహ్రూ వీరు దేశానికి తమ విశ్వాసపాత్రతను చూపడం లేదనే భావించాలనీ మనలో అనేక లోపాలున్నమాట వాస్తవమేఅయినా అది యిలాంటి విశ్వాస హీనతకుదారితీయరాదనీ లోపాల తొలగింపునకు మనం శపథంపూని పనిచేయాలని శ్రీ నెహ్రూ అన్నారు.

బొంబాయి, ఖాట్మండు, శ్రీనగర్, అహ్మదాబాద్ కలకత్తా, షిల్లాంగ్, గౌహాతి మున్నగు అనేక ప్రాంతాల నుండికూడా స్వాతంత్ర్య దినోత్సవ వార్తలు చేరాయి. (స్థలాభావంవల్ల అవివరాలు ప్రచురించ సాధ్యం కావడంలేదు—సం॥)

మద్రాసులో రాష్ట్రపతి డా॥ ప్రసాద్ స్వాతంత్ర్యోత్సవ లలో పాల్గొన్నారు. ఐలెండ్ గ్రౌండ్సులో ఆయన రక్షణ దళాలు, పోలీసు ఎస్. సి. సి. పాల్గొన్న కవాతు ప్రదర్శనను తిలకించి గౌరవ వందనం స్వీకరించారు.

ఈ ఉత్సవాన్ని తిలకించడానికి వేలాది ప్రజలు గుమిగూడారు.

ఈసందర్భంగా ప్రసంగిస్తూ రాష్ట్రపతి డా॥ ప్రసాద్ సుహృద్భావముద్వారా, పరస్పర సహజీవనంద్వారా దేశ సమైక్యతను సాధించాల్సిన అవశ్యకతను ఉద్ఘాటించారు భారత పతాక సౌకధ్వజ ఎస్. ఎస్. ఢిల్లీనుండి యీ సందర్భంలో 31 శతఘ్నులు ప్రేల్చబడ్డాయి రాత్రిఆకాశ కనువిందుగా వైద్యుతీకరించబడింది.

సాయంత్రం మెరీనాబీచ్‌లోజరిగిన బహిరంగ సభలో ప్రసంగిస్తూ రాష్ట్రపతి హిందీ భాష విషయంలోని సామ్రాజ్యవాదతత్వం వెల్లడించబడదని దాక్షిణాత్యులకు హామీఇచ్చారు. ఆయన యీసభలో 20 నిముషాలసేపు హిందీ సమస్యపైనే ప్రసంగించారు.

ఒంగోలులో స్వాతంత్ర్యదినోత్సవము

ఒంగోలు, ఆగస్టు 17

స్థానిక సి. యస్. ఆర్. శర్మ కళాశాలలో స్వాతంత్ర్యదినోత్సవము అతివైభవముగా జరుపబడెను. శ్రీ డా॥ బి.వి.యల్. నారాయణ (యం. యల్. ఏ) పతాక ప్రతిష్ఠ గావించిరి.

విద్యార్థి సైనికదళ వందన స్వీకారానంతరం జరిగిన సభకు శ్రీవి ముత్తు అయ్యర్ (ప్రిన్సిపాల్) అధ్యక్షత వహించిరి. శ్రీ ఎ. రామకృష్ణయ్య (కార్యదర్శి) సభాసదులకు స్వాగతము చెప్పిరి.

శ్రీ బి. వి. యల్. నారాయణ మాట్లాడుతూ స్వాతంత్ర్య దినోత్సవ ప్రాముఖ్యము వివరించిరి.

శ్రీయుతులు తల్లావఝుల కృతివాస తీర్థులు, యం.వి. ఎస్ శర్మ, ఇ భరద్వాజ ప్రభృతులు ఉపన్యసించిరి.

శ్రీ నాయని హరిబాబు (విద్యార్థి సంఘ అధ్యక్షులు) మాట్లాడుచూ సభను జయప్రదము చేసినందులకు, తన హృదయ పూర్వక ధన్యవాదములు సమర్పించిరి.

ఈ సందర్భములో నూతన పర్ణశాలకు శ్రీ బి. వి. యల్. నారాయణచే ప్రారంభోత్సవము గావింపబడెను.

పట్టణ కాంగ్రెసు యాజమాన్యమున స్వాతంత్ర్య దినోత్సవము

ఒంగోలు పట్టణ కాంగ్రెసు సంఘ యాజమాన్యమున స్వాతంత్ర్య దినోత్సవము బ్రహ్మాండముగా జరుపబడెను. ఈ సందర్భములో గొప్ప ఊరేగింపు దోవల పాలెము నుండి బయలు దేరెను. దోవల పాలెములో శ్రీ పెద్దిరెడ్డి సింగారెడ్డి పతాక ప్రతిష్ఠగావించిరి. వలుచోట్లజరిగినజండా ప్రతిష్ఠ తరువాత జరిగిన బ్రహ్మాండమైన ఊరేగింపులో వందలకొలది ప్రజలు పాల్గొనిరి.

ఈ ఊరేగింపు తదితర కార్యక్రమము శ్రీ చింతా రామచంద్రారెడ్డి (పట్టణ కాంగ్రెసు అధ్యక్షులు) నిర్వహించిరి.

రాత్రి బండ్లమిట్టలో బుర్రకథ చెప్పిరి. (మా. వి)

రాకపోకలు

ముఖ్యమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య ఆగస్టు 19వ తేదీ ఉదయం బయలుదేరి విమానంలో విశాఖపట్నం వెడతారు. అక్కడినుంచి శ్రీకాకుళంవెళ్ళి 22వ తేదీ ఉదయం హైద్రాబాద్‌కు చేరుకుంటారు.

పబ్లిక్ వర్క్సుమంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు ఆగస్టు 19వ తేదీ ఉదయం బయలుదేరి విశాఖపట్నం వెడతారు. తరువాత శ్రీకాకుళం సందర్శించి 22వ తేదీ ఉదయం హైద్రాబాద్‌కు చేరుకుంటారు.

పశుపోషణ, మత్స్య, అటవీ శాఖలమంత్రి శ్రీ యం పళ్ళంరాజు ఆగస్టు 18వ తేదీ సాయంత్రం బయలుదేరి రాజమండ్రి వెడుతారు. అచ్చటనుండి మండపేట, రామచంద్రపురం మీదుగా కాకినాడ వెడతారు. ఆగస్టు 22వ తేదీ ఉదయం హైద్రాబాద్‌కు తిరిగి వస్తారు.

ధర్మాదాయాలు సహకార శాఖా మంత్రి శ్రీ కల్లూరి చంద్రమౌళి, ఆగస్టు 19వ తేదీ ఉదయం బయలుదేరి గుంటూరు, నరసారావు పేటలకి వెడతారు. ఆగస్టు 22వ తేదీ రాత్రి హైద్రాబాద్‌కు తిరిగి వస్తారు.

న్యూయార్కు ప్రత్తి

న్యూయార్కు, ఆగస్టు 17		
ప్రారంభం	31	83
ముగింపు	30	91

నగర వార్తలు

మలక్‌పేట ప్రభుత్వ వాణిజ్య పాఠశాల విద్యార్థి యూనియన్

మలక్‌పేటలోని ప్రభుత్వవాణిజ్య పాఠశాల విద్యార్థియూనియన్ అధ్యక్షుడుగా శ్రీ బాబూరావు ఉపాధ్యక్షుడుగా శ్రీ ద్వారకలాల్, కార్యదర్శిగా శ్రీ జి. విశ్వనాథం, కోశాధిపతిగా శ్రీ కె. శివకుమార్, రీడింగ్ రూం కార్యదర్శిగా శ్రీ ఎం.రఘునాథరావు, గేమ్స్ కార్యదర్శిగా శ్రీ ఇ. ఎస్. డొమింగో ఎన్నికయ్యారు.

వ్యవసాయ కళాశాల విద్యార్థి సంఘం

ఉస్మానియా విశ్వవిద్యాలయ వ్యవసాయ కళాశాల విద్యార్థి సంఘానికి శ్రీ ఎం. కమల్ (అధ్యక్షుడు) మహ్మద్ ముంతాజ్ సిద్దిఖి (ఉపాధ్యక్షుడు), కె.రామేశ్వర్ (కార్యదర్శి) ఎ. జగన్నాథరావు (సంయుక్త కార్యదర్శి), ఎం. వినయరావు (కోశాధిపతి) ఎన్నికయ్యారు.

బార్ కౌన్సిల్ పరీక్షలు

ఆంధ్రప్రదేశ్ బార్ కౌన్సిల్ పరీక్షలు నవంబరులో జరుగుతాయి. దరఖాస్తు ఫారాలు కౌన్సిల్ కార్యదర్శి నుండి పొందవచ్చు. స్టేట్ బ్యాంకులో కౌన్సిల్ ఖాతాకు ఫీజు రు. 25లు దాఖలు చేయాలి. 15-9-60 లోగా దరఖాస్తులు చేరాలి, 5 రూపాయల అపరాధ రుసుముతో 25వ తేదీవరకు పంపవచ్చు.

ప్రకటన

నాకు తంగెళ్లపల్లి నర్సింలు వల్దు రాఘవులు నివాసం జంగపల్లి తా॥ సిద్దిపేట గారితో వివాహమై సుమారు 6(ఆరు) సంవత్సరములు అయ్యి అత్తవారింటికి రాకపోకలు జరుగుచున్నవి. నాల్గు మాసముల నుండి మాత్రము నన్ను తన ఇంటికి తీసుకపోక నన్ను యెన్నియో బాధలు పెట్టి రెండవ వివాహము చేసికొనునన్నట్లు తెలియుచున్నది. నేను ఉండగా ఇతరులు ఇట్టి మోసమునకు గురియై వివాహము సకుసిద్ధము కాకూడదని కోరుచున్నాను. ఒకవేళ చేసినను నాకుగలహక్కు మరియు వారి ఆస్తిపై గల అధికారం మొత్తం ప్రభుత్వ శాసనప్రకారం నాకే ఉండగలదు. రెండవ వివాహము చెల్లనేరదని ఇందు మూలముగా ప్రకటన చేయుచున్నాను.

ఇట్లు

తంగెళ్ళపల్లి వరలక్ష్మి

W/o నర్సింలు వల్దురాఘవులు

(జంగపల్లి)

5-9-1005, తోపులబట్టి,

హైద్రాబాద్-ద.

హైద్రాబాదు, ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో

సివిల్ రివిజన్ పిటిషన్ నెం. 1742/1958.

విజయవాడ మునిసిపాలిటీ మునిసిపల్ కమీషనర్ ద్వారా } పిటిషనర్

మరియు

ఠాగార్వాడ శేషగిరిరావు ... రెస్పాండెంటు.

స్మాల్ కాజ్ నెం. 255/1957 నందు

విజయవాడ సబ్ కోర్టు తీర్పు పై

పైన పేర్కొనిన సివిల్ రివిజన్ పిటిషన్, పిటిషనర్ చే హైకోర్టునందు వేయబడినది.

రెస్పాండెంటు కోర్టుకు హాజరుకాని పక్షములో యీ సివిల్ రివిజన్ పిటిషన్ ఎక్స్‌పార్టిగా నిర్ణయించబడునని గమనించవలయును

ఎ. యస్. చౌధ్రి,

పిటిషనర్ యొక్క అడ్వొకేట్.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విద్యుచ్ఛక్తిశాఖ

శ్రీశైలం హైడ్రో ఎలక్ట్రిక్ ప్రాజెక్టు

టెండరు నోటీసు

పనిపేరు: డోర్నాల-శ్రీశైలంరోడ్‌పైన శ్రీశైలం డామ్‌సైట్-రీచ్ 1 కి 44 K. M. మొదలు మైలునుండి 8½/2మైలువరకు శాశ్వతమైన కంకరరోడ్ నిర్మాణము.

పై పనికి 7-9-1960 సా॥ 3-00 గం॥ వరకు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, శ్రీశైలం హైడ్రో ఎలక్ట్రిక్ ప్రాజెక్టు, శ్రీశైలం (పి. ఒ), కర్నూలుజిల్లా వారిచే సీల్డు టెండర్లు స్వీకరించబడును.

అగ్రిమెంటు ఫారము నెం 2.

చెల్లించ వలసిన డిపాజిట్ పైకము రూ. 5,000/- చలాను రూపములో మాత్రము స్వీకరించబడును.

టెండరు డాక్యుమెంట్ల ఖరీదు: రూ. 5-10 (సేల్సుటాక్స్‌తో సహా) రిజర్వుబ్యాంక్ ఆఫ్ ఇండియా లేక ఆంధ్రప్రదేశ్ లోని ఏ ట్రెజరీలలోనైనా "ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, శ్రీశైలం డివిజన్, శ్రీశైలం వారి పద్దులో పి. వి. III ఇతర రెమిటెన్సు రసీదుల హెడ్" క్రింద జమకట్టవలెను.

టెండరు డాక్యుమెంట్ల వివరములను సూపరింటెండింగ్ ఇంజనీర్, సివిల్ ఇన్‌వెస్టిగేషన్స్, ఖైరతాబాద్ (పి. ఒ), హైద్రాబాద్-ద. మరియు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, శ్రీశైలం డివిజన్‌వారినుండి చాలానుతో జతపరచిన దరఖాస్తును పంపించి 8-8-1960 నుండి ఆఫీసు పని వేళలలో పొందవచ్చును.

సూపరింటెండింగ్ ఇంజనీరు,

టెలిగ్రామ్స్: హైడ్రాలిక్స్ | సివిల్ అండ్ ఇన్‌వెస్టిగేషన్స్ విద్యుచ్ఛక్తిశాఖ, ఆంధ్రప్రదేశ్, ఖైరతాబాద్, హైద్రాబాద్-ద. 4.

మున్సిపల్ కార్పొరేషన్, హైద్రాబాద్

(ప్రజారోగ్యశాఖ)

టెండరు నోటీసు

1960-61 సంవత్సరమునకుగాను శ్యానిటరీ ఇన్‌స్పెక్టర్లకు యూనిఫారములు సప్లయిచేయుటకుగాను సీల్డు టెండర్లు 1960 సం॥ ఆగస్టు 27 వ తేదీ మధ్యాహ్నము 1-00 గంటకు గానీ లేక అంతకు ముందుగానీ అందునట్లు పంపవలెను.

మంజూరు చేయబడిన మొత్తము రు. 4,200/-. మిగతా వివరములు పరతులు కమీషనర్, మునిసిపల్ కార్పొరేషన్, హైద్రాబాద్, చార్జ్ ఆఫీసు (ప్రజారోగ్యశాఖ) కార్యాలయమునుండి కార్యాలయం పనిచేయు సమయములో పొందగలరు.

సం॥ × × ×

కమీషనర్.

Edited Printed and Published by N. Narotham Reddy M. A. for the Golkonda Publications Ltdat the Golkonda printing Press Hyderabad A. P.

4 వ సంయుక్త వారము

పక్షిరాజా వారి

విమల

(తెలుగు)

సాగర్ & అజంతా

హైద్రాబాద్. సికింద్రాబాద్.

ఆటలు: 2-30, 6-00 మరియు 9-30 గం॥

హెచ్చుతరగతులకు అడ్వాన్సు బుకింగ్ గలదు.

మరియు రాజరాజేశ్వరి- వరంగల్.

(Trupix) —ఛమ్రియా విడుదల.

4 వ సంయుక్త వారము

నియోలైట్ ఫిల్మ్స్

పోలీస్ డిటెక్టివ్

తా॥ శ్యామ, సుదీప్, డేవిడ్, జయశ్రీ, గాడ్‌కర్, అన్వర్, పమ్మి, హెలెన్, భగవాన్.

యాకుత్ మహల్ లిబర్టీ

హైద్రాబాద్. హైద్రాబాద్.

ఆటలు: 6-30, 9-30 గం॥

హెచ్చుతరగతులకు అడ్వాన్సు బుకింగ్.

(Trupix) —శ్రీ సినీకార్పొరేషన్ విడుదల

రేపు మ॥ 12-30 నుండి జమ్‌ఖుద్‌లో ప్రారంభము.

అధునాతన ప్రపంచములోని అద్భుత సన్నివేశముల చిత్రించిన ఉత్తమ వినోదచిత్రము

ముకుల్ పిక్చర్స్ సమర్పించు ఆర్. ఎల్. సూరీస్

"సూపర్ మ్యాన్"

తా॥ సిదూపరాయ్, జైరాజ్, సీత, తివారి, రేణుమాకర్, హెలెన్, (సూపర్ డాగ్ అండ్ గర్ల్స్).

దర్శకత్వం: అనరీష్ ఠాకూర్ సంగీతం: సర్దార్ మాలిక్ బిరుదు: ప్రేమ్‌ధవన్

జమ్‌ఖుద్ మహల్ హైదరాబాదు. రాజేశ్వర్ సికింద్రాబాదు.

శుక్ర, శని, ఆదివారములు 4 ఆటలు: 12-30, 3-30, 6-30, 9-30.

శుక్ర, శని, ఆదివారములు 3 ఆటలు: 3-30, 6-30, 9-30

(Trupix) —మూవీస్ ప్రయివేట్ లిమిటెడ్ విడుదల.